టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 03 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 349 | పేజీలు 09 | వెల : 6/-

రాహుల్ హిందూత్వను అవమానించలేదు

శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే

ముంబై: బిజెపిని లక్ష్యంగా చేసుకుని సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సందర్భంగా రాహుల్ ఎక్కడా హిందూమతాన్ని అవమానించేలా విమర్శలు చేయలేదని, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే మంగళవారం వెల్లడించారు. "పార్లమెంట్‌లో రాహుల్ ప్రసంగాన్ని విన్నాను. మాలో ఎవరూ హిందుత్వను అవమానించరు. దాన్ని మేం సహించేది లేదు. ఇది రాహుల్‌కు కూడా వర్తిస్తుంది. బీజేపీ మాత్రమే హిందుత్వకాదు. నేను బీజేపీని నిషేధిస్తాను. హిందుత్వను కాదు" అని థాక్రే వివరించారు. విపక్షనేతగా రాహుల్ పార్లమెంట్‌లో సోమవారం చేసిన తొలి ప్రసంగంలో బీజేపీపై అడ్డూఆపూలేని విమర్శల దాడి చేశారు. మతం పేరుతో ప్రజలను విభజిస్తున్నారని బీజేపీ నాయకులపై దుయ్యబట్టారు.

సుప్రీం కోర్టులో ట్రంప్‌నకు ఉపశమనం

వాషింగ్టన్: అధ్యక్ష ఎన్నికల్లో (2020) ప్రజాతీర్పును మార్చివేసేందుకు యత్నించారనే అభియోగాలను ఎదుర్కొంటున్న అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. నేరాభియోగాల విచారణల నుంచి మాజీ అధ్యక్షులకూ మినహాయింపు ఉంటుందని సుప్రీం కోర్టు సోమవారం చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. 9 మందితో కూడిన ధర్మాసనంలో ఆరుగురు న్యాయమూర్తులు సమర్థించగా, ముగ్గురు న్యాయమూర్తులు వ్యతిరేకించారు. కోర్టు తాజా నిర్ణయంతో నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల లోపు న్యాయస్థానాల్లో ట్రంప్‌ను విచారించే అవకాశాలు ఉండవు. స్పెషల్ కౌన్సిల్ జాక్ స్మిత్ మోపిన అభియోగాల్లో మిగిలిన వాటిపై విచారణ కోసం ట్రయల్ కోర్టుకు ఈ కేసును న్యాయస్థానం తిప్పి పంపినప్పటికీ అవేవీ ఇప్పట్లో విచారణకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. బాలెట్ పత్రాల్లో ట్రంప్ పేరు చేర్చవద్దన్న కిందికోర్టు తీర్పును నిలిపివేసిన ట్రంప్‌నకు అనుకూలంగా సర్వోన్నత న్యాయస్థానంలో వెలువడిన మరో తీర్పు ఇది. 'అమెరికా రాజ్యాంగంలో పొందుపరిచిన అధికారాల విభజనను అను సరించి ప్రస్తుత అధ్యక్షునికి ఉన్నట్లే మాజీ అధ్యక్షునికి నేరాభియోగ విచా రణ సంపూర్ణ మినహాయింపు ఉంటుందని జస్టిస్ జాన్ రాబర్ట్ తీర్పులో పేర్కొన్నారు.

అబద్ధాలు.. పిల్లచేష్టలు!

- రాహుల్‌గాంధీపై ప్రధాని ధ్వజం
- రిజర్వేషన్లు, అగ్నిపథ్, ఎమ్మెస్పీ సహా
- అనేక విషయాలపై అసత్య ప్రచారం
- హిందువులపై దుష్ప్రచారం ఒక కుట్ర
- 'నీట్' బాధ్యుల్ని క్షమించేది లేదు: మోదీ
- '3 రెట్లు వేగంగా పనిచేసేందుకే ప్రజలు
- మూడోసారి గెలిపించారని వ్యాఖ్య

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకత్వాన్ని వ్యాపింపజేయాలని చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. రిజర్వేషన్లు, రక్షణ నియామకాలు, ఎమ్మెస్పీ సహా అనేక విషయాలపై అసత్యాలు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు మోదీ మంగళవారం సమాధానమిచ్చారు. కాంగ్రెస్ పార్టీపైనా, రాహుల్ గాంధీపైనా విరుచుకుపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేశం కోరుకుంటోందని స్పీకర్‌కు తెలిపారు. ప్రతిపక్ష నేతలు పిల్లచేష్టలకు పాల్పడుతున్నారంటూ పరోక్షంగా రాహుల్‌పై విమర్శలు గుప్పించారు. గతంలో కౌగిలించుకోవడం, కన్ను గీటడం వంటి పనులకు పాల్పడ్డారని.. ఇప్పుడు దేవుళ్లను కూడా తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. హిందూ ఉగ్రవాదం వంటి పదాలను వాడడం, మతాన్ని డెంగీ, మలేరియాతో పోల్చడం సరికాదని, దేశం ఇలాంటి వాటిని క్షమించదని చెప్పారు. హిందువులకు వ్యతిరేకంగా తప్పుడు ప్రకటనలు చేయడాన్ని తీవ్రమైన కుట్రగా అభివర్ణించారు. పదేళ్లలో తమ ప్రభుత్వ పనితీరు చూసిన ప్రజలు.. మరింత బాగా పనిచేసేందుకే మూడోసారి గెలిపించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. గతంలో కంటే మూడు రెట్లు వేగంగా పనిచేస్తామన్నారు. అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్డీయేకు ప్రజలు

మిగతా 9లో..

హాథ్రాస్‌లో ఘోరం..

- తొక్కిసలాటలో వందమందికి పైగా మృతి
- నిండు ప్రాణాలు బలిగొన్న సత్సంగ్‌ముందు జనం బారులు
- ఉత్తరప్రదేశ్‌లో విషాదం
- రాష్ట్రపతి సహా పలువురి దిగ్భ్రాంతి

హాథ్రాస్ : హాథ్రాస్ జిల్లా సికందర్ రావు పోలీసు స్టేషన్ పరిధిలోని పులారి గ్రామంలో స్థానిక గురువు గౌరవార్థం ఏర్పాటు చేసిన సత్సంగ్ (ప్రార్థనా సమావేశం) సందర్భంగా జరిగిన ఈ తొక్కిసలాట పెనువిషాదానికి దారితీసింది. వందమందికి పైగా నిండు ప్రాణాలు కోల్పోగా, సుమారు రెండువందల మందికిపైగా క్షతగాత్రులయ్యారని ఇటా సీనియర్ ఎస్పీ రాజేష్ కుమార్ తెలిపారు. వచ్చిన జనం వెళ్ళిపోవడానికి ప్రయత్నించిన సమయంలో ఈ తోపులాటలు, తొక్కిసలాట చోటు చేసుకుందని ఈ కార్యక్రమానికి హాజరైన ఒక మహిళ తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జరిగిన ఈ భయానక సంఘటనకు సంబంధించిన దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. మృతదేహాలను బస్సుల్లో, టెంపోల్లో తరలిస్తున్నారు. ఇటా ఆస్పత్రికి ఇప్పటివరకు 27 మృత దేహాలను తీసుకువచ్చారు. వీరిలో 23 మంది మహిళలు కాగా, ముగ్గురు పిల్లలు, ఒక పురుషుడు వున్నారని ఎస్‌పి విలేకర్లకు తెలిపారు. ఈ సత్సంగ్ కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారని, జనాలు కిక్కిరిసి రావడంతో తొక్కిసలాట జరిగిందని ఎస్‌పీ చెప్పారు. కాగా ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ఆగ్రా అదనపు డీజీపీ, అలీగఢ్ కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దారుణ ఘటనపై రాష్ట్రపతి

మిగతా 9లో..

స్వచ్ఛందంగా దీక్ష విరమిస్తున్నా

ఆరోగ్యం సహకరించడం లేదు.. అవయవాలు దెబ్బతినే ప్రమాదం

ఎవరి ప్రలోభాలకు లొంగలేదు.. ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొంటా

ఉద్యోగాల సాధనే లక్ష్యం: మోతీలాల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఆమరణ దీక్షతో నా ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. తొమ్మిది రోజులపాటు ఎలాంటి ఆహారం తీసుకోక క్రియాటిన్ లెవల్స్ పెరిగి, కిడ్నీ, లివర్ దెబ్బతిన్నాయి. శరీరం పూర్తిగా సహకరించని కారణంగా స్వచ్ఛందంగా దీక్ష విరమిస్తున్నా. నా తల్లిపై ప్రమాణం చేసి చెప్తున్న. ఇందులో ఎవరి బలవంతం, ఒత్తిడి లేదు' అని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్ నాయక్ స్పష్టం చేశారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మోతీలాల్ నాయక్ మంగళవారం గాంధీ దవాఖాన వద్ద మీడియా సమక్షంలో కొబ్బరినీళ్లు తాగి దీక్ష విరమణ ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ఎవరి ప్రలోభాలకు లొంగలేదని, బయట కొందరు కావాలని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన దీక్షకు బీఆర్ఎస్, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని, నూరు శాతం నిరుద్యోగుల సమస్యల

మిగతా 9లో..



అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులతో సీఎం సమీక్షా సమావేశం

త్వరలో సీఎం జిల్లాల పర్యటన

ఐఏఎస్‌లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

వినూత్నంగా ఆలోచించండి.. ప్రజలకు చేరువ కండి

పనితీరు మార్చుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"ఐఏఎస్‌లు తమ పని తీరును మార్చుకోవాలి. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదు. విధిగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి. జనానికి ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగండి. అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేద లకు అందించడంలో పారదర్శకంగా వ్యవహరించండి. తెలంగాణను దేశానికి ఆదర్శగా నిలపండి" అని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్రం లోని అన్ని విభాగాల కార్యదర్శులతో మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యతాక్రమం, ప్రజ లకు, ప్రభుత్వానికి మధ్య తత్సంబంధాలు తదితర అంశాలపై వారికి సీఎం దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు ఎంతో మంది సీఎంలతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారనీ, సర్కార్ ఆలోచనా విధానానికనుగుణంగా వారు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రతి రోజూ సమయం ప్రకారం సచివాలయంలో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికోసారి జిల్లాల పర్యటనకు వెళ్లాలని సూచించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని ఈ సందర్భంగా సీఎస్‌ను ఆదేశించారు. ఆస్పత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను సంబంధిత అధికారులు తరుచూ పర్యటించాలని కోరారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే కిందిస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై అవగాహన

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 03-07-2024

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ దిష్టిబొమ్మ దహనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్లమెంట్ లో బిజెపిని, హిందువులను అవమానించే విధంగా హిందువులు అంటే అసత్యం, హింస, విద్వేషం అని మాట్లాడటాన్ని ఖండిస్తూ ఇందూర్ నగరంలో ఆర్ ఆర్ చౌరస్తాలో ప్రతిపక్ష నేత రాహుల్ దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ శక్తికేంద్ర ఇంచార్జ్ పల్నాటి కార్తీక్ మాట్లాడుతు హిందువుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. భారతదేశం సురక్షితంగా ఉందంటే కారణం ఈ దేశంలో ఉన్న హిందువులని, బిజెపి కార్యకర్తలు ఉన్నంత వరకు ఈ దేశాన్ని, భారతమాతను కాపాడుకుంటామని తెలియజేసారు. మరోసారి బిజెపి పైన కానీ హిందువుల పైన కానీ తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గింజోట్ కిరణ్, జగదీష్, వంశీ, ప్రశాంత్, బబ్లు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ టైక్వాండో ఛాంపియన్ షిప్‌లో రాజేష్‌కు గోల్డ్ మెడల్

అభినందించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన జిల్లా కేంద్రానికి చెందిన రాజేష్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అభినందించారు. గత నెలలో గోవాలో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలో మన నిజామాబాదు జిల్లాకు చెందిన ఎమ్. రాజేష్ పుమ్ సే జూనియర్ 13 సంవత్సరాల విభాగములలో వెండి పతకము సాధించారు. క్యూరేగి విభాగములో బంగారు పథకం సాధించిన రాజేష్ ను, మాస్టర్ హిరలాల్ ను ఇందూర్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అభినందించారు. ఇందూర్ జిల్లాలో మట్టిలో మాణిక్యాలు ఎందరో ఉన్నారని, ముఖ్యంగా జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులు ఉన్నారని, వారందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొన్నారు.

మెగాడీఎస్సీ ప్రకటించాలి

బీజేవైఎం మండల అధ్యక్షుడు పోచమ్మల కనకయ్య

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

రామయంపేట్ మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో మంగళవారం నిరుద్యోగుల సమస్యలపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.గత ప్రభుత్వం మాదిరిగానే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోచమ్మల కనకయ్య ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, 25 వేల టీచర్ ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ బీసీ మోర్చా నాయకులు నవనీత్ రాజ్ బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల ప్రోత్బలంతోనే... భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పొద్దుటూరు గ్రామ చెరువు సిఖం లో జరిగిన అక్రమకు గురైన చెరువుని చేపల సొసైటీ వారు ఎమ్మార్వోకి కలెక్టర్ కి తెలియచేసి అక్రమానికి గురైన చెరువును స్వాధీనం చేసుకునే క్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ అనే రైతును నీకు నాయ్యం చేస్తాము అని నమ్మబలికి ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ దగ్గరకి టైం అయిపోయే సమయంలో తీసుకువెళ్లి వారు లేరు అని చెప్పి బహిరంగ ప్రదేశానికి తీసుకువెళ్లి బాగా మద్యం తాపించి మద్యం మత్తులో మండల కాంగ్రెస్ నాయకులు పై కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామ పెద్దలపై బి ఆర్ఎస్ నాయకులు అనుకూలంగా మందు సీసా ఇచ్చి వీడియో లు ఒకటికి నాలుగు సార్లు షూట్ చేసి అతనే అక్కడనే వదిలివేసి రావడం. తనకు న్యాయం చేపిస్తావని వదిలి వెళ్లారని తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినాడు.ఈ దుర్ఘటనతో కాంగ్రెస్ పార్టీ కానీ కాంగ్రెస్ నాయకులు గానీ ఎటువంటి సంబంధం లేదని తెలియజేసారు.ప్రభాకర్ చనిపోయింది ముమ్మాటికి టిఆర్ఎస్ నాయకులు మాటలు నమ్మి,తనకు తానుగా ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రేరేపించి, చేసి కాంగ్రెస్ నాయకులు పై బురదజల్లే ప్రయత్నం చేయటం చాలా విడ్డూరం.ఈ విషయం మీద ప్రతిపక్షం చేసే అబద్దాలను మాయ మాటలను నమ్మొద్దు అని పోలీసులు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి దోషులైన వారిని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేపు జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ నెల జులై 4న జరిగే కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఎన్ఎస్యుఐ, ఎస్ఎఫ్ఐ, ఏ ఐ ఎస్ ఎఫ్, పిడిఎస్యు, ఏఐపిఎస్యు ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోటగల్లి లో గల నీలం రామచంద్రయ్య భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణేష్ మాట్లాడుతూ లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్టిఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని, దేశవ్యాప్త ఆందోళనలు జరిగినా దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి దేశంలో నెలకొనడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు.

నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని, కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 4న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం,పిడి ఎస్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్,డాక్టర్ గణేష్, ఏఐపీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ అనిల్,పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రిన్స్,విద్యార్థి సంఘల నాయకులు గణేష్, అశుర్, నిఖిల్ తదితదిరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కారించాలి

అనుమతి లేని కళాశాలలను బహిర్గతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామబాద్ జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలల దోపిడిని అరికట్టాలని పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఉపాధ్యక్షులు అశుర్, అనిల్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియమించకుండా విద్యార్థుల సంఖ్య ఎలా పెరుగుతుందన్నారు.అదేవిధంగా జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలకు అనుమతులు లేకుండా, సౌకర్యాలు లేకుండా, క్వాలిఫికేషన్ లేని టీచర్ల విద్యాబోధన చెప్తున్నా జిల్లా అధికారులు నిమ్మకునీరెత్తి నట్లు ఉండడం సిగ్గుచేటన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో పుస్తకాలముతున్నా, ఇష్టం వచ్చిన రీతులుగా ఫీజులు వసూలు చేస్తున్నా, జిల్లా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో ఫీజులను డిస్నే చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అనుమతులు లేని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో నెలకొన్న ప్రతీ సమస్యను పరిష్కరించి ప్రైవేటు కార్పోరేట్ దోపిడి నియంత్రణకి ముందున్దాల్సిందిగా కోరారు.లేని పక్షంలో విద్యార్థి ఉద్రమాలు ఉధృతం అవుతాయని, జరిగే పరిణామాలకు జిల్లా విద్యాధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందు,కోశాధికారి నిఖిల్, నాయకులు మహిపాల్, మమత తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై నిరసన

మెదక్ పట్టణంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ గారు మాట్లాడుతూ నీళ్ళు - నిధులు - నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం.గత బి అర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది.ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున,నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది.అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండ గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది.బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు..గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్టుపోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి.పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జి.ఓ.నెంబర్.46ను వెంటనే రద్దు చేయాలి.జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఎమ్మార్వో గారికి వినతి పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వినర్ సాయిబాబా గారు,జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్, మెదక్ అధ్యక్షులు మార్గం రాజు,బబ్లు,పట్లోరి రాజు,అశోక్,బాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంకై 5న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలి : బి మల్లేష్

గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, 5వ తేదీ లోపల వారికి జీతాలను ఇవ్వాలంటూ మరియు ఇతర సమస్యల పరిష్కారంకై జులై 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు.ఎడపల్లి మండల కేంద్రంలోని జానకంపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల నుండి 8నెలల వరకు జీతాలు పెండింగ్ లో ఉన్నాయని దీని మూలంగా కార్మికులు ఆర్థికపరమైన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ జీతాలను చెల్లించి, ప్రతి నెలఐదో తారీకు లోపల ఇవ్వాలని అన్నారు.కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వివిధ కేటగిరీలుగా కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించి వారికి పంచాయతీ అసిస్టెంట్లుగా నామకరణ చేయాలని వారు పేర్కొన్నారు. ప్రతి కార్మికునికి ఐదు లక్షలు ఇన్సూరెన్స్ చేయాలని ప్రమాద బీమా 10లక్షలు ఇవ్వాలని, వయస్సు పైబడిన వారికి మారిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఐదు లక్షల సర్వీసు ఇవ్వాలని, మరణించిన కార్మికులకు దహన సంస్కారానికి 30వేల రూపాయలు ఇవ్వాలని తెలిపారు. సంవత్సరానికి మూడు జతల యూనిఫారాలు,చెప్పులు, సబ్బులు, నూనె, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ చట్టాలు అమలు చేయాలని,8 గంటల పని దినాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంజయ్య,లక్ష్మీ, గంగాధర్,సాయిలు, శ్రీను,రాజయ్య,గోపి, తదితరులు, పాల్గొన్నారు.

సేవా గుణాన్ని చాటుకున్న సుంద్రు విజయ్ సోదరులు

నిరుపేద విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం ఏర్పాటు

కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

పేద విద్యార్థులకు సుంద్రు విజయ్ సోదరులు ప్రతిరోజు ట్యూషన్ లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం ఏర్పాటు చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన సుంద్రు విజయ్, వారి సోదరుడు భాస్కర్ రావు ఇరువురు మద్దుకూరు గ్రామంలో ఉన్న పేద విద్యార్థులు మంచిగా చదివి వారి కాళ్లపై వారు నిలబడాలనే ఉద్దేశంతో ప్రతి నెల రూ 3 వేల రూపాయలు అందజేస్తున్నారు. మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్టు ద్వారా ప్రతిరోజు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు సోమవారం నుండి శుక్రవారం వరకు అల్పాహారం అందిస్తున్నారు. మిగతా శని ఆదివారాలకు అల్పాహారం లేకపోవడంతో గో ఇండియా ట్రస్ట్ మండల ఇన్చార్జ్ కుంజా రామకృష్ణ ఇదే విషయాన్ని సుంద్రు విజయ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన వారి సోదరుడితో మాట్లాడి అల్పాహారం అందించుటకు ముందుకు వచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుంద్రు విజయ్ మాట్లాడుతూ... పేద విద్యార్థులకు కుంజా రామకృష్ణ పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పటం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆ విద్యార్థులకు ట్యూషన్ చదువుకునే సమయంలో కడుపు ఖాళీగా ఉంటే నీరసం వచ్చి చదువుపై దృష్టి సారించలేరని అందుకోసమే మా అన్నదమ్ములిద్దరూ కలిసి విద్యార్థులందరికీ అల్పాహారం అందించడానికి ముందుకు వచ్చాము. అలాగే ఈ సంవత్సరం మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్కూల్ ఫస్ట్, అలాగే మండలం ఫస్ట్ వచ్చిన వారికి మంచి పారిషోత్తం కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. విద్యార్థులు మంచి పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా సుంద్రు విజయ్ సోదరులకు గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లాజరస్ మాజీ సర్పంచ్ పద్దం వినోద్, గ్రామస్తులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 03-07-2024

శ్రీనివాసరావు శృతి వనంలో మొక్కలు నాటిన ఎఫ్‌డిఓ కోటేశ్వరరావు

చలమల శ్రీనివాసరావు ఆశయాలను కొనసాగిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వహించి వలస పోడు సాగుదారుల చేతిలో దారుణం హత్యకు గురైన చలమల శ్రీనివాసరావు ఆశయాలను ప్రతి ఒక్కరం కొన సాగిద్దామని ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు.మండల పరిధిలోని పోకలగూడెం బీట్ పరిధిలోని 10 హెక్టార్లను చలమల శ్రీనివాసరావు శృతివనం గా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మంగళవారం ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు శృతి వనంలో మొక్కలు నాటి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చలమల శ్రీనివాసరావు వృక్షాలు, అటవీ జంతువుల వృద్ధి పట్ల, ఎనలేని కృషి చేశారన్నారు.అడవినే ప్రాణంగా నమ్ముకుని ఒక నిబద్ధత గల అధికారిగా పని చేయడం జరిగిందన్నారు.కానీ కొంతమంది వలస పోడు సాగుదారుల దాడిలో దారుణ హత్యకు గురి కావడం దురదృష్టకరమన్నారు.ఆయన భౌతికంగా మా దగ్గర లేకపోయినా ఆయన ఆశయాలను మన మందరం కొనసాగించాలన్నారు.అందులో భాగంగా ప్రతి ఒక్కరు ఆయన శృతి వనంలో మొక్కలు నాటి ఆయనకు నివాళులర్పించాలన్నారు.అలాగే పోడుపేరుతో కొత్తగా ఎవరైనా అడవులను నరికిన జంతువులను వధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,మాజీ స్పీకర్,మాజీ మంత్రివర్యులు నియోజకవర్గ శాసనసభ్యులు పొచారం శ్రీనివాస్ రెడ్డిని మంగళవారంమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్,గుప్త,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరుగొండ హనుమాండ్లు, మండల నాయకులు,పాల్గొన్నారు.

చింతకాని తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి యువమోర్చా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో చింతకాని మండలం యువ మోర్చా అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చింతకాని మండల తాసిల్దార్ కార్యాలయం ముందుట నిరసన తెలియజేస్తూ నిరుద్యోగ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండా గోపి మాట్లాడుతూ గ్రూప్ వన్ గ్రూప్ టూ నియామకాలని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు, నిరుద్యోగతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, .గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. .అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థుల కి 33% రిజర్వేషన్ ను కేటాయించాలి ,జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చ నాయకులు నాగచారి, అనబోతుల సురేష్, మండల యువమోర్చ ప్రధాన కార్యదర్శి సతీనపల్లి గోపి, గోదా మంగయ్య, విగ్నేష్, హరి, హేమంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య పై రాష్ట్ర ప్రభుత్వం జుడీషియల్ కమిటీ వెయ్యాలి

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామాని చెందిన బోజర్ల ప్రభాకర్ అనే రైతు తన వ్యవసాయ భూమిని కొంత మంది కాంగ్రేస్ పార్టీ నాయకులు డోజర్లు,జేసీబీలతో దున్ని తనకున్న పట్టా భూమిని ఆక్రమించు కొన్నారని కోరుతూ ఎస్పై,ఎమ్మార్వో,కలెక్టర్ ని కలిసిన్యాయం జరగడం లేదని ఎంతో ఆవేదనతో వీడియో తీయించుకొని పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న రైతుకు సంఘీ భావం తెలుపుతూ వారి ఆత్మకు శాంతికుగాలని కోరుతూ, భాద్యులైన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని,రైతు కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్షగ్రేషియా ఇవ్వాలని,ఆ కుటుంబాని ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ,ఈ ఆత్మ హత్య పై రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నతమైన జుడీషియల్ కమిటీ వెయ్యాలని డిమండ్ చేస్తు ఈ రోజు హైద్రాబాద్ లో జరిగిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేసారు.ఈ ప్రెస్ మీట్ లో మాజీ స్పీకర్ మధుసుధనా చారి ,పెద్ది సుదర్శన్ రెడ్డి ,దేవిప్రసాద్ ,బొమ్మెర రాంమూర్త,ఎర్రోళ్ళ శ్రీనివాస్, పల్లె రవికుమార్ ,ఆళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు

అవలంబిస్తున్న నిరంకుశ ధోరణిని ఖండించిన బీజేవైఎం నేత రాజా సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలపై అవలంబిస్తున్న నిర్ణయం కామారెడ్డి జిల్లా నాయకులు రాజాసింగ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరిట సాధించుకున్న తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో నీళ్లు నిధులు దోపిడికి గురైతే నియామకాలు కంటికి కనిపియ్యకుండా పోయినాయి.పదేండ్ల బీఆర్ఎస్ అరాచక పాలన తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేవంత్ రెడ్డి నిరుద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామని,ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికి,నిరుద్యోగుల ఓట్లను దండుకొని ముఖ్యమంత్రి పదవి చేపట్టి నేడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో బిజీగా ఉంటూ. భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు.అందుకని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పైన పోరాటాలు చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ ఆదేశాను సారం బీజేవైఎం బాన్సువాడ శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తున్నము. గ్రూప్ 2 గ్రూప్ 3 ల్లో అదనంగా పోస్టులను పెంచాలి, టీచర్లకు 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ని నిర్వహించాలి, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో వారికి యమపాశం లాగా మారిన జీవో నెం. 46ను వెంటనే రద్దు చేయాలి,ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి,అన్ని నియామకాల్లో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించక పోయినట్లయితే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపట్టి అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేసి నిరుద్యోగుల పక్షాన పోరాటం చేసి మీ మెడలు వంచైనా సాధిస్తామని బీజేవైఎం నాయకులు హెచ్చరించారు.

బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి కొరకు కలిసి పని చేద్దాం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మాజీ మంత్రి, మాజీ శాసనసభ సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ని మంగళవారం బాన్సువాడ పట్టణంలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల బాలరాజు.ఈసందర్భంగా పోచారం ని శాలువాతో సత్కరించిన బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు.అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశంలో పోచారం మాట్లాడుతూ..బాన్సువాడ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను.నా రాజకీయ జీవితం ముగిసేలోగా బాన్సువాడ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చడమే నా ఆశయం.మంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. అలాంటి ఉద్యేశం, ఆలోచన కూడా లేదు.ఉన్నత పదవులు నాకు కొత్తకాదు.బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధే నాకు ముఖ్యం.కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకుని పోతాను. ఏకపక్ష నిర్ణయాలు ఉండవు. అందరిని కదుపులో పెట్టుకుని చూసుకుంటాను.నియోజకవర్గం అభివృద్ధికి మీ అందరి సహకారం కావాలి.1977 లో నా రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే ప్రారంభించాను. తదుపరి టిడిపి, టిఆర్ యస్ లలో పనిచేశాను.నా రాజకీయ ప్రస్థానం ఏ పార్టీతో మొదలైందో తిరిగి అక్కడికే వచ్చాను.ఏ పార్టీలో ఉన్నా నిజాయితీ, నిబద్ధత చాలా ముఖ్యం. ఏం చెప్పుతామో అదే చేయాలి.ఏ రంగంలో అయినా క్రమశిక్షణ చాలా ముఖ్యం.కాసుల బాలరాజు ఏ పనిచేసినా మడమ తిప్పడు. వారి పనితీరును గమనించిన రాష్ట్ర నాయకత్వం బాలరాజు కి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవిని ఇవ్వబోతుంది. బాలరాజు కి రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల మనమంతా సంతోషించాలి. తరువాత మనమందరం కలిసి వారిని ఘనంగా సన్మానిద్దాం.టిడిపి లో నేను కాసుల బాలరాజు ఇద్దరం కలిసి పనిచేశాం, ఇద్దరం అత్యంత సన్నిహితంగా ఉండేవారం.రాజకీయంగా విడిపోయినా మా ఇద్దరి మధ్య వ్యక్తిగతంగా ఎలాంటి వైరం లేదు.రాజకీయాలలో విమర్శలు సహజం, కానీ వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం ఉండకూడదు.ఎప్పుడైనా లోకల్ లోకలే. బయట నుండి వచ్చిన వాళ్ళు అద్దెకు ఉండేవారు మాత్రమే. బాలరాజు కు కార్పొరేషన్ చైర్మన్ పదవి వస్తే వాళ్ళకు కడుపు నొప్పి ఎందుకు ?.బాన్సువాడ నియోజకవర్గంలో గత ఇరవై ఏళ్ళుగా కాంగ్రెస్ జెండా మొసింది కాసుల బాలరాజు. అలాంటి వ్యక్తికి ఉన్నత పదవి వస్తే సంతోషించాలి తప్ప అడ్డం పడకూడదు.నాకు బయటకు ఒకటి, లోపల ఒకటి ఉండదు.మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నాయకులను, కార్యకర్తలను గౌరవించాలని మా వాళ్ళకు అందరికీ సూచించాను. ఇకనుండి పాత, కొత్త అని తేడా లేకుండా అందరం ఒక్కతాటిపై కలిసి నడవాలి.అందరం కలిసి భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాదిద్దాం.రేవంత్ రెడ్డి ని కలిసినప్పుడు నియోజకవర్గ సమస్యలపై వివరించినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు.నాకు ఎలాంటి ఆశలు లేవు, నియోజకవర్గ అభివృద్ధే నా ఆశయం.కాసుల బాలరాజు మాట్లాడుతూ.....శీనన్నది పెద్ద మనస్సు, మంచి వ్యక్తిత్వం కలిగిన మనిషి. శీనన్న మనస్తత్వం నాకు బాగా తెలుసు, మాట గట్టిగా ఉన్నా మనసు మెత్తనిది. అడిగితే కాదనడు.పోచారం శీనన్నను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు ఫోన్ చేసి అభిప్రాయం అడిగారు.బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నది. పోచారం గారు వస్తే అత్యంత బలంగా మారుతుందని చెప్పాను.పోచారం శీనన్న వస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు, గతంలో కూడా నేను శీనన్నతో కలిసి పనిచేసాను, ఇప్పుడు కూడా కలిసి బ్రహ్మాండంగా పనిచేస్తానని చెప్పాను. పోచారం శీనన్నతో, ఆయన కొడుకు తోను కలిసి పని చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పాను.నాకు పార్టీ ముఖ్యం. కొంతమంది దుష్ట శక్తుల నుండి పార్టీని కాపాడుకోవాలంటే పోచారం కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిన అవసరం ఉన్నది.నేను గతంలో ప్రతిపక్ష పార్టీ నాయకునిగా పోచారంపై రాజకీయంగా పోరాడాను తప్ప నాకు శీనన్నతో వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం లేదు.నేను పార్టీకి కట్టుబడి పనిచేసే వ్యక్తిని.గ్రామాలలో ఏ అవసరం వచ్చినా, సమస్య ఉన్నా మీరు శీనన్నను అయినా నన్ను అయినా నేరుగా సంప్రదించండి. అందరికీ న్యాయం జరుగుతుందిశీనన్న నాయకత్వంలో బాన్సువాడ నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందుతుంది.బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం శీనన్న నాయకత్వంలో పని చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దుడ్డు గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఎఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగ, దుడ్డు గంగాధర్ ఎన్ని కాయ్యారు.మహబూబాద్ పట్టణంలో జూన్ 30 ఆదివారం నిర్వహించిన, రాష్ట్ర జనరల్ కౌన్సిలింగ్ సమావేశంలో, రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ట్లు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ తెలిపారు. ఇందులో భాగంగా, మాక్లూర్ మండల ఒడ్డడ్ పల్లి గ్రామానికి చెందిన దుడ్డు గంగాధర్ ను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ, రైతుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సమగ్ర పంటల బీమా పథకం, విత్తనాలను,ఎరువులను 70% శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలను, రైతులకు ప్రభుత్వం సరఫరా చేయాలని, అలాగే రైతుల రుణాలు రద్దు చేయాలని, కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని, పంట నష్టపరియారాన్ని తక్షణమే చెల్లించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు యువసేన చట్టాలను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచి కూలి రేట్లు పెంచాలన్నారు. భూమిలేని నిరుపేదలకు భూపంపిణీ పథకం అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

సాహిత్య సాంస్కృతిక వికాసంలో డిఎస్ కృషి శ్లాఘనీయం

రాజనీతిజ్ఞునికి హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాదులో సాహిత్య సాంస్కృతిక వికాసానికి నిజామాబాద్ గడ్డమీద పుట్టిన నాయకుడిగా, నిజామాబాద్ శాసనసభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ రాజకీయ దురంధరునిగా, రాజ నీతిజ్ఞునిగా ధర్మపురి శ్రీనివాస్ తనదైన ప్రత్యేకమైన శైలిలో చేసిన కృషి గణనీయమైనదని, ఆయన హయాంలో నిజామాబాద్ జిల్లాలో అనేక సాంస్కృతిక సాహిత్య సమారోహాలు జరిగాయని హరిదా రచయితల సంఘం అధ్యక్షులు ఘనపురం దేవేందర్ అన్నారు. కేర్ డిగ్రీ కళాశాలలో జరిగిన"డిఎస్ కు శ్రద్ధాంజలి" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదులో కాకుండా ఇతర జిల్లాలలో మొదటిసారిగా నంది నాటకోత్సవాలు జరిగాయి అంటే అది నిజామాబాద్ జిల్లాలోనే అని, దానికి కారణం ఆనాటి శాసనసభ్యుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అని ఆయన గుర్తు చేసుకున్నారు. 2006లో జరిగిన నంది నాటకోత్సవాలలో ప్రసిద్ధ నటులు టీ. కాంతారావు, ప్రసిద్ధ దర్శకులు డాక్టర్ దాసరి నారాయణరావు, ప్రఖ్యాత నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు వంటి మహామహుల్ని ఇందూరు తీసుకువచ్చారని గుర్తు చేశారు. వారి హయాంలోనే నిజామాబాద్ జిల్లాలో పలుమార్లు ఇందూరు ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. అందులో భాగంగా జ్ఞానపీట్ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి, ప్రఖ్యాత అవధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు లను నిజామాబాద్ రప్పించి కవి సమ్మేళనం అష్టావధానాలను నిర్వహించారన్నారు. సాగర్ కళామందిర్ ఆధ్వర్యంలో జరిగిన 105వ భగత్ సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ప్రచురించిన వైతాళిక సాహిత్య మాసపత్రికను డిఎస్ చేతుల మీదుగా ప్రారంభించారని, సాగర్ కళామందిర్ ఆధ్వర్యంలో కాసర్ల నరేష్ రావు రాసిన గుండె గాయాలు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారని దేవేందర్ వివరించారు. డి. శ్రీనివాస్ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని వివరిస్తూ ప్రముఖ సినీ దర్శకుడు శ్రీనాథ్ డి ఎస్ చరిత్రను పుస్తకంగా రాశారని తెలిపారు. నాటి తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆవుల మంజులతను జిల్లాలో జరిగిన సాహిత్య సాంస్కృతిక సమారోహానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించి జిల్లాలో గొప్ప సాహితి వాతావరణానికి తనదైన తోడ్పాటు అందించారని నివాళి అర్పించారు. ఆయన మృతి రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు తీరని లోటు అని అభివర్ణించారు. జిల్లాలో ప్రముఖ కవులైన పంచ రెడ్డి లక్ష్మణ్ కు డి ఎస్ అత్యంత సన్నిహితులబి, ప్రముఖ కవులు సిహెచ్ మధు, ఘనపురం దేవేందర్, తిరుమల శ్రీనివాస్ ఆర్యలను ప్రోత్సహించారని వారు గుర్తు చేసుకున్నారు. డీఎస్ నిర్వహించే శాంకరి జూనియర్ కళాశాలలో జరిగిన పలు ఉత్సవాలలో గజల్ శ్రీనివాస్, సినీ నటుడు శివ బాలాజీ వంటి లెజెండ్స్ ని ఆహ్వానించి విద్యార్థులలో సాహిత్య సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కవి పంచ రెడ్డి లక్ష్మణ్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు సరాల సుధాకర్, తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య, స్వర కోకిల అధ్యక్షుడు బెజుగం శ్రీనివాస్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, జర్నలిస్టు కవి భట్టు శ్రీధర్ రాజు, బి. రూపేశ్ తదితరులు డీఎస్ కు నివాళులర్పించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 03-07-2024

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నీ సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు బిచ్కుంద ప్రశాంత్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి వర్యులు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు దేశాయి పేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి పోచారం శ్రీనివాస్ రెడ్డి తోనే సాధ్యం అవుతుంది అని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఘనంగా ఇన్నర్ వీల్ క్లబ్‌ల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులుగా రూపా మిట్టల్, కవిత అగర్వాల్

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులుగా వైష్ణవి, తేజస్వి

ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించిన 315 డిస్టిక్ చైర్మన్ ప్రేమలత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఈ రెండు మహిళా క్లబ్‌ల నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని లేడీస్ క్లబ్ లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా ఈ సంవత్సర కాల పదవి కాలానికి ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్య దర్శులుగా రూపా మిట్టల్, కవిత అగర్వాల్ ఎన్నికయ్యారు. అదే విధంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్య దర్శులుగా వైష్ణవి రాచకొండ,డాక్టర్ తేజస్వీ కళ ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గం 2024 జూన్ 1 నుంచి 2025 జూన్ 30 వరకు ఏడాది పాటు పదవీకాలంలో బాధ్యులుగా వ్యవ హరించనున్నారు. గత ఏడాది ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్య దర్శులుగా వ్యవహరించిన సుజాత పాండు,సులోచన రాణి.అదే విధంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులుగా వ్యవహరించిన డాక్టర్ స్రవంతి చిద్రవర్, నందిని గిల్డా తమ బాధ్యతలను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి అప్పగించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్టిక్ చైర్మన్ మామిడిపూడి ప్రేమలత నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సమాజ సేవలో

మహిళలు మేము సైతం అంటూ ముందుకు రావడం గొప్ప విషయన్నారు. అయితే ఇన్నర్ వీల్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో స్వచ్ఛందంగా సేవలందిస్తుందని తెలిపారు. ప్రధానంగా నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా ఇన్నర్ వీల్ క్లబ్ పని చేస్తుందన్నారు. ఈ సంస్థలో ఎటువంటి నిధులు లేనప్పటికీ స్వయంగా క్లబ్ సభ్యులంగా చేయి చేయి కలిపి కొంత డబ్బు పోగుచేసి అవసరాల మేరకు ప్రాజెక్టుల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.దేశ భవిష్యత్తు కోసం ముఖ్యంగా అక్షరాస్యతను మెరుగుపరచాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో మారు మూల గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి సంవత్సరం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఒక ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకొని ఆ పాఠశాలను దత్తత తీసుకొని అక్కడ అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ మౌలిక సదుపాయాల కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయన్నారు.వాటిని అధి గమించడంలో భాగంగా తమ వంతు బాధ్యతగా ఒక పాఠశాలను ఎంచుకొని పేద విద్యార్థులకు బాసటగా నిలు స్తున్నామన్నారు.ఈ

విషయంలో ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతగా విద్యా ప్రమాణాలు పెంచడంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలను పెంచేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ సంవత్సర కాలానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సైతం విభిన్న విధాలుగా నిరక్షరాస్యతను నిర్మూలించడంతో పాటు అక్షరాస్యతను పెంపొందించేందుకు సరికొత్త ఆలోచనలతో ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీంతో పాటు సమాజానికి అవసరమైన స్వచ్ఛంద సేవా కార్య క్రమాలను సైతం విస్తృతం చేయాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ వారికి కాలర్, పిన్ అందజేశారు.ముగింపులో ముఖ్య అతిథిగా హాజరైన 315 డిస్టిక్ చైర్మన్ మామిడిపూడి ప్రేమలతను ఘనంగా సన్మా నించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు గోదాదేవి,సౌందర్య, వైశాలి సుబేదార్,కాపర్తి అనిత,సప్న అల్రెజ,అను పమ సుబేదార్,శీతల్ సోనీ,సాక్షి బన్సల్,మనిషా జోషి,డాక్టర్ భాగ్యలక్ష్మి,శిరీష మూడ,రావులపల్లి జయ,జయశ్రీ పాల్గొన్నారు.

అనాధలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం పుణ్యకార్యం

ఇందూరు యువత సేవలు అందరికి ఆదర్శం

అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తనకంటూ ఎవరూ లేని అనాధలకు మేమున్నామంటూ బాధ్యతగా అంతిమ సంస్కారాలు నిర్వహించడం పుణ్యకార్యమని, సమాజ సేవ కార్యక్రమాలలో ఇందూరు యువత నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శమని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రశంసించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కోనియాడారు. నిరంతరం అన్నదాన కార్యక్రమమనేది నిర్విరామంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇవే కాకుండా మతిస్థిమితం లేని వారికి సపర్యలు చేయడం, అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం చాలా పుణ్య కార్యక్రమమని సంస్థ ప్రతినిదులని అభినందించారు. సంస్థ తలపెట్టే మనశ్శాంతి కోవెల ఆశ్రమానికి సంబంధించి తామ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతు తమ సంస్థ చేసే కార్యక్రమాల వివరాలను తెలిపారు. అదేవిధంగా సంస్థ అధ్యక్షుడు చిటిమిల్ల హరిప్రసాద్ మాట్లాడుతు తమ సంస్థ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని త్వరలో

మనశ్శాంతి కోవెల ఆశ్రమం ఏర్పాటు చేసి సేవలను మరింత విస్తృత పరుస్తామని తెలిపారు. అనంతరం సంస్థకు విశిష్ట సేవలను అందించిన వాల బాలకిషన్, నాగేందర్, రాజేష్ శర్మ, బొందుగుల ప్రసాద్ లను ముఖ్య అతిథి చేతులు మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సుమీల శర్మ,సూజాత రెడ్డి,సుజాత,చందాజగన్,జగదీశ్వర్,పట్టేవార్ శ్రీనివాస్, బొడా హన్మండ్లు,కొమ్మ సుధాకర్ ఎర్రం శ్రీనివాస్, సుభాష్, నవనాథ్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నూతన కార్యవర్గానికి అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ నూతన కార్యవర్గాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో అభినందించారు. ఇటీవల రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నూతన కార్యవర్గ బాధ్యతలు స్వీకరించిన అధ్యక్ష కార్యదర్శులు పద్మ శ్రీనివాస్, రాచకొండ గౌరీ శంకర్, కోశాధికారిగా కసుబ సంపత్ నూతన కార్యవర్గంలో ఎన్నిక కావడం పట్ల రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి విజయరావు, గంగారెడ్డి తోపాటు ఆకుల అశోక్, జితేంద్ర మలాని, కమల్ ఇనాని, వేద్ ప్రకాష్ మిట్టల్, బాబురావు వీరంతా కలిసి నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులకు ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హిందువులతోనే దేశం సురక్షితంగా ఉంది

హిందువులను, బిజెపిని కించపరిస్తే సహించేది లేదు

రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్లమెంట్ సాక్షిగా చట్టసభల్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,మాట్లాడుతు హిందువులు ఎవరైతే ఉన్నారో హింస, అసత్యం,ద్వేషం రెచ్చగొడతారు అని యావత్ హిందువులను అవమానించే విధంగా కించపరుస్తూ మాట్లాడిన మాటలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తీవ్రంగా ఖండించారు.పదేళ్లు అయితే కానీ ప్రతిపక్ష హోదా రాని కాంగ్రెస్ పార్టీ జరిగిన ఎన్నికల్లో వంద సీట్లు కూడా గెలవని రాహుల్ మతిలేని మాటలు మాట్లాడుతున్నాడని,కాంగ్రెస్ అంటేనే హిందువుల వ్యతిరేక పార్టీ అని,గత 70 ఏళ్ల నుండి హిందువులను వివక్షకు గురి చేస్తుంది కాంగ్రెసే అని ధ్వజమెత్తారు. హిందువుల ఏళ్లనాటి కల అయోధ్య రామమందిరం పున:ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానిస్తే కూడా కాంగ్రెస్ నాయకులు రాలేదని, అదే ఆఫ్ఘనిస్తాన్ లో ఉన్న బాబా సమాధికి వెళ్ళడానికి మాత్రం సమయం,ప్రేమ ఉన్నాయని అన్నారు.తెలంగాణాలో కూడా రేవంత్ సర్కార్ ఓ వర్గంపై తెగ ప్రేమ ఓలకపోస్తున్నాడని, కేంద్రం ఉగ్రవాద సంస్థగా గుర్తించి నిషేదించిన జామాతే ఇస్లామి సంస్థకు ప్రభుత్వం నుంచి 2 కోట్లు విడుదల చేయడం సభకు వికారాబాద్ లో సకల వసతులు కల్పించడం బట్టే తెలుస్తుందన్నారు.కాంగ్రెస్ ఈ దేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని,ఈ దేశవిచ్ఛిన్నాన్ని కోరుకుంటుందని చెప్పారు.బిజెపి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నంత వరకు ఈ దేశాన్ని భారత మాతను కాపాడుకుంటాం అని, హిందువుల వల్లే ఈ దేశం సురక్షితంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ తోక పార్టీ ఎంఐఎం అధినేత జై పాలస్తిన అనడం,రాహుల్ చేసిన వ్యాఖ్యలకు యావత్ హిందూ సమాజం ఖండిస్తుందని, వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని, బిజెపి గురించి,హిందువుల గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.

జాతీయ రహదారి అలైన్మెంట్‌ను పునఃసమక్షించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆర్మూర్ నుండి మంచిర్యాల ల మధ్య నిర్మించ తలపెట్టిన ఎన్హెచ్ 63 జాతీయ రహదారి నాలుగు వరుసలుగా విస్తరణ పనుల్లో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట నుండి ముల్కాల వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం చేసిన అలైట్మెంట్ ను పునః సమీక్షించాలని పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ లు కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ని కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్హెచ్ 63 ప్రతిపాదిత విస్తరణ పనుల్లో భాగంగా లక్షెట్టిపేట నుండి హాజీపూర్ మండలం ముల్కల వరకు గోదావరి తీరం వెంట ఉన్న వివిధ గ్రామాల ప్రజలు గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయారని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తరణ చేపట్టాలని కోరారు. అదేవిధంగా లక్షెట్టిపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య సమస్య తలెత్తకుండా బైపాస్ రోడ్డు నిర్మించాలన్నారు. అదేవిధంగా ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని మర్యాద కలిసి, ఆయనతో సింగరేణి కార్మికుల సంక్షేమం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోటపలుకుల తిరుపతి, పట్టి వెంకటకృష్ణ, జోగుల శ్రీదేవి, రాచర్ల సంతోష్, అక్కల దివ్య, బోయిని దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త బెల్లల్ కాశీరం ఇంట్లో శుభాకార్యంకు హాజరైన బోర్లం గ్రామ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలబెల్లల్ కాశీరం ఇంట్లో జరిగిన కూతురు శుభాకార్యం లో పాల్గొన్న శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, బోర్లం గ్రామ రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వం రెడ్డి ,బోర్లం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్, బోర్లం నాయకులు కార్యకర్తలు మన్నె చిన్న సాయిలు, కల్లూరి రాజారామ్, పూజం జీవన్, మన్నె భూషణ్, కమ్మరి అంజయ్య ,డి. రాజ్ కుమార్ ,మన్నెశేక్కరి, సాయిలు, డ్రైవర్ గంగారాం, చిన్న గంగారాం, పోతురాజ్ లింగం, తదితరులు, పాల్గొన్నారు.

వర్షాకాలంలో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

సింగరేణి సీఎండి ఎన్ బలరామ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా ఈ వర్షాకాలంలోనూ ఉత్పత్తికి విఘాతం కలగకుండా రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, అలాగే రోజుకు 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు చేయాలని సింగరేణి సిఎండీ ఎన్ బలరామ్ కోరారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో ఉత్పత్తిపై , నూతన ప్రాజెక్టులు, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు,ఇతర కంటిన్యూయస్ మైనర్ల పని తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వర్షాకాలంలో ఉత్పత్తికి నష్టం వాటిల్లకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టపరచుకోవాలని,క్వారీల్లో నిలిచిన వర్షం నీటిని పంపింగ్ చేయాలని, ఏదైనా షిఫ్ట్ లో వర్షం వల్ల ఉత్పత్తికి నష్టం కలిగితే మరుసటి షిఫ్ట్ లో భర్తీ చేయాలని సూచించారు.ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలను,ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఏజెన్సీల నియామకం వంటివి పూర్తి చేశామని, ఏరియా యాజమాన్యాలు మరింత శ్రద్ధ

వహిస్తూ,లక్ష్యాల మేర బొగ్గు ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, దీనిలో మరో 5 ఏళ్లలో మొత్తం 10 గనులు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని, దీనికోసం సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు.ఈ ఏడాది మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ గనులకు సంబంధించిన మిగిలిన అనుమతులు, ఏర్పాట్లను కాలక్రమ పట్టిక ద్వారా పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ తమకు కేటాయించిన 8 గంటల పూర్తి సమయం పనిచేసే విధంగా వారిని చైతన్య పరచాలని అధికారులు సైతం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ రావు, ఆపరేషన్స్, పర్సనల్ డైరెక్టర్ ఎన్ వి కె శ్రీనివాస్, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి, కోఆర్డినేషన్ జిఎం జి దేవేందర్, సిపిపి జిఎం రవికుమార్, కార్పొరేట్ ఏరియా జిఎం లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, అన్ని ఏరియాలోని జిఎం లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సోషల్ మీడియా ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధి ప్రదాత ,మాజీ మంత్రి మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నీ మంగళవారం తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ ఇలియాస్ అలీ ,బాగ్బాన్ కమిటీ సదర్ మొహమ్మద్ కాజింగ తదితరులు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 03-07-2024

ఎంపీటీసీ మద్దుల రాణి కి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండలం లోని షాపూర్, తొండాకూర్, కోమటిపల్లి గ్రామాల ఎంపీటీసీ మద్దుల రాణికి మండల కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఎంపీటీసీగా బాధ్యతలను స్వీకరించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన రాణి పదవి కాలం ముగుస్తున్నందున వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, నందిపేట్ ఎమ్మార్వో డొంకేశ్వర్, ఎంపీపీ, ఎంపీటీసీలు హాజరై శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా ఆర్చరీ కోచ్ మద్దుల మురళి తదితరులు పాల్గొన్నారు.

టు బిహెచ్కె హనుమాన్ మందిర్ ఆలయంలో కొనసాగిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తడుకోలు శివారులో గల టు బిహెచ్కె కాలనీ అభీష్ట అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం చేపట్టారు. ప్రతి మంగళవారం ఉదయం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నాటికి 57 వారాలు పూర్తయినాయని వారు తెలిపారు. టు బిహెచ్కె కాలనీలోని హిందూ బంధువులందరూ ప్రతి మంగళవారం ఉదయం పెద్ద సంఖ్యలో సకాలంలో హాజరై సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టు బిహెచ్కె కాలనీవాసులు, హనుమాన్ భక్తులు, పాల్గొన్నారు.

తై బజార్ వేలం పాట డబ్బులు రికవరీ చేయాలని తాసిల్దార్ కు బిజెపి నాయకుల ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ పరిధిలో గత సంవత్సరం తాయి బజార్ వేలం పాటలో పాడిన 15 లక్షల రూపాయలు చేయాలని మంగళవారం బీర్కూరు మండల బిజెపి నాయకులు తాసిల్దార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అలాగే వృద్ధులకు అందించే పింఛన్ కార్యాలయం పోస్ట్ ఆఫీస్ రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో దానిని మార్చి వారికి అనుకూలంగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేయాలని కోరారు. తాసిల్దార్ స్పందించి అయినంత త్వరగా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి యోగి, నాయకులు బీరుగొండ, సత్యం, బసవరాజ్, తదితరులు, పాల్గొన్నారు.

అటవీశాఖ రేంజ్ కార్యాలయం ముందు పోడు దారులు నిరసన

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన పలువురు పోడుదారులు మంగళవారం స్థానిక అటవీశాఖ రేంజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. రెండేళ్ల క్రితం తాము పోడు సాగు చేసుకుంటున్న భూమిని ప్లాంటేషన్ పేరుతో లాక్కొని మద్దుకూరు గ్రామంలోని పోడు పట్టాలు వచ్చిన వారికి అప్పగించారని పోడు సాగుదారులు ఆరోపిస్తున్నారు. కష్టపడి పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్నా అటవీని తీసుకొని పోడు పట్టదారలకు ఎలా పంచి పెడతారని పొడుసాగుదారులు ప్రశ్నిస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళనకు కొనసాగిస్తామని తెలిపారు.

గెర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలో వివిధ కారణాలతో గైర్హాజర్ అవుతున్న సింగరేణి ఉద్యోగులకు గురువారం పట్టణంలోని సీఈఆర్ క్లబ్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌన్సిలింగ్ విషయాన్ని గమనించి, సంబంధిత గని, విభాగాల ద్వారా తెలిపిన విధంగా గైర్హాజరు ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో ఈ కౌన్సిలింగ్ కు హాజరై, తమ ఇబ్బందులు తెలపాలని సూచించారు.

ఈ సారు మాకొద్దు.. పాఠశాల ముందు తల్లిదండ్రుల నిరసన...

ఠాణాకలాన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుని తీరుపై ఆగ్రహం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఠాణాకలాన్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని తీరుపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. గ్రామంలో పాఠశాల విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడంటూ ఇలాంటి ప్రధానోపాధ్యాయున్ని తమ పాఠశాలలో వద్దంటూ విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్ ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరిస్తున్నాడని,విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పాఠశాల ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా స్కూల్లో త్రాగునీటి,కాలకృత్యాలు తీర్చుకొనేందుకు నీటి వసతిలేదని దీంతో ఒంటికి, రెంటికి వస్తే విద్యార్థులు ఇంటికి వచేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా విద్యాబోధన చేయాల్సిన ప్రధానోపా ధ్యాయుడు నరేందర్ గ్రామంలో పిల్లల తల్లి దండ్రులకు స్కీంల పేరిట డబ్బులు కట్టించు కొంటున్నాడని, బోధనపై దృష్టి పెట్టాల్సిపోయి తన స్వంత పనులపై పెడుతూ విద్యార్థుల జీవితాలతో ఆట లాడుతున్నాడని ఆరోపించారు. అలాగే తమ పాఠశాలలో గత ఏడాది 150 మంది విద్యార్థులు ఉండగా ప్రధానోపాధ్యాయుడి తీరుతో ప్రస్తుతం 52కి చేరిందని, తమ గ్రామం తరపున విద్యా వాలింటర్ ను ఏర్పాటు చేసుకొంటే వారిని సైతం పని చేయకుండా చేశాడని ఇలాంటి ఉపాధ్యాయులు ఉంటే వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలో విద్యార్థులంతా ఖాళీ అయ్యే ప్రమాదముందని అన్నారు. తామంతా పేద కుటుంబాలకు చెందిన వారమని డబ్బులు పెట్టి ప్రైవేటు పాఠశాలలకు పంపలేక ప్రభుత్వ పాఠశాలకు పంపితే ఉపాధ్యాయుడు తమ పిల్లల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. మధ్యాహ్న భోజనం సైతం రుచికరంగా లేకపోవడంతో పిల్లలు ఇంటినుండి కూరలు తెచ్చుకొంటున్నారని,ఇదంతా ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణ లేక పోవడం వల్లేనని విమర్శించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రధానోపాధ్యాయున్ని తమ పాఠశాల నుండి తొలగించి మరొక ఉపాధ్యాయున్ని రీప్లేస్ చేయాలని కోరారు. ఈ విషయమై కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జాన్ పాఠశాలకు విచ్చేసి తల్లిదండ్రుల, ప్రదానోపాధ్యాయుని వివరణ సేకరించారు.

ఎడపల్లిలో బాల కార్మికుడి గుర్తింపు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా బోధన్ డివిజన్ పరిధిలో గల ఆయా మండలాల్లో బాల కార్మిక నిర్మూలన అధికారులు, కార్మిక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని మంగళవారం కొనసాగే వారాంతపు సంతపై దాడులు నిర్వహించి కూరగాయలు అమ్ముతున్న ఓ13 సంవత్సరాల బాలున్ని గుర్తించారు. ఈసందర్భంగా చైల్డ్ వెల్ఫేర్, కార్మికశాఖ అధికారులు మాట్లాడుతూ...ఎక్కడై నా పని చేసే పిల్లలు కానీ,బాల కార్మికులు కానీ,వీధి బాలలు కానీ గుర్తించి తమకు సమాచారం ఇస్తే వారిని చిల్డ్రన్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యూసి) ముందు హాజరు పరిచి వారిని ఫిట్ ఇంట్యూషన్ లో చేర్పించడం జరుగుతుందని లీగల్ ప్రొఫ్షెషన్ ఆఫిసర్ అనిల్ కుమార్, బోధన్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నరేందర్ రాజులు అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించే వారాంతపు సంతలో దాడులు నిర్వహించి అందులో కూరగాయల అమ్మకం చేపడుతున్న బాల కార్మికుడిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు అదుపులోకి తీసుకున్నామన్నారు. పరిశ్రమలలో కానీ వ్యాపార సంస్థల్లో కానీ ఇంటి పనుల్లో,పాలేరు పనుల్లో ఇలా పలు వ్యాపార సముదాయల్లో 14 సంవత్సరాల లోపు పిల్లల చేత పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈముస్కాన్ కార్యక్రమంలో కార్మిక శాఖ,చైల్డ్ ప్రొటెక్షన్ శాఖ, పోలీస్ శాఖ,వైద్య,విద్య శాఖలు పాల్గొంటాయని అన్నారు. ప్రమాదకరంకానీ వ్యాపారసముదాయల్లో14 సంవత్సరాలలోపు పిల్లలు గనుక పనిచేసినట్లుతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అలాగే ప్రమాదకరమైన వ్యాపార సంస్థల్లో 18సంవత్సరాలలోపు పిల్ల లు పనిచేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా బాల కార్మికులు, పిల్లలు,వీధి బాలలు ఎక్కడైనా పనిచేసినట్లయితే వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారిని ఫిట్ ఇంట్యూషన్ లో చేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన ఎన్జీఓ సభ్యురాలు మమత, కానిస్టేబుల్ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ షౌకత్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడుల్లో 3.30 కేజీల గంజాయి పట్టివేత

రెండు కేసుల్లో నలుగురిపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

శతకోటి ఉపాయాలకు అనంత కోటీ మార్గాలు అన్నట్లుగా గంజాయిపై దాడులు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ ఎక్కడో ఒక చోట గంజాయి అమ్మకాలు, రవాణను అక్రమార్కులు కొనసాగిస్తూనే ఉన్నారు. ఐనప్పటికీ పట్టువదులని విక్రమార్కుడి తరహాలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు దాడులు నిర్వహిస్తు గంజాయిని పట్టుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లాలో రెండు వేర్వేరు కేసుల్లో 3.30 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా మోత్తాడ్ ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని వెల్పూర్ వద్ద ఒక యువకుడు 210 గ్రాముల గంజాయితో పట్టుబడ్డాడు. పట్టుబడిన నిందితుడిని గంజాయి ఎక్కడి నుంచి తీసుక వచ్చావని అడగగా ఆదిలాబాద్ జిల్లా భ్కెంసా నుంచి ముజాయిద్ ఖాన్ అనే వ్యక్తి దగ్గరి నుంచి తీసుక వచ్చినట్లు సమాచారం ఇచ్చాడు. ఈ సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ మెంట్ సీఐలు స్వప్న, వెంకటేష్‌లు సిబ్బంది కలిసి పట్టబడిన నిందితుడితో రెండు కిలోల గంజాయిని అర్డర్ చేశారు. బ్కెంసా నుంచి ముజాయిద్ ఖాన్ బ్కెక్‌పై గంజాయిని తీసుకవచ్చాడు. ఎన్ఫోర్స్మెంట్ మెంట్ పోలీసులను చూసి బ్కెక్ వదిలి వేసి ఆడవిలోకి పారిపోయాడు. బ్కెక్‌లో ఉన్న గంజాయిని తూకం వేయగా 2.10కిలో గంజాయిగా తేలింది. ఈ కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఒక నిందితుడు పారిపోవడంతో పాటు మిగిలిన రిశ్వంత్‌ను అరెస్టు చేశారు. నిజమాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోమరో కేసులో కిలో గంజాయిని ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి బ్కెకులు, సేల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు గంజాయి కేసుల్లో సీఐ లతోపాటు ఎస్సై నర్సింహచారీ, ఉత్తమ్, బోజన్న, రాంబచన్, ఆశన్న, హమీద్, విష్ణు, అవినాష్, మంజుల, సుకన్య పాల్గన్నారు. రెండు కేసుల్లో గంజాయిని పట్టుకున్న సిబ్బందిని డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మనోహత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి హాజరై, మొక్కలు నాటారు. ముందుగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ రైతు వేదిక ఆవరణంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అదేవిధంగా కన్నెపల్లి మండలం జన్కాపూర్ గ్రామపంచాయతీ రైతు వేదిక ఆవరణంలో సైతం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి హాజరై, అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అదేవిధంగా కన్నెపల్లి మండలం జన్కాపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్వహించిన రైతు వేదిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జన్కాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై, కన్నెపల్లి, భీమిని మండలాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కన్నెపల్లి, భీమిని మండలాలకు చెందిన సుమారు 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కారుకూరి రామచందర్, ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్, ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, నాయకులు నాతూరి స్వామి, మంద అనిత, హరీష్, భామల్లపల్లి భరత్, కన్నెపల్లి మండల ఎంపీపీ సృజనా నర్సింగరావు, కన్నెపల్లి, భీమిని మండలాల తహశీల్దార్లు, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన మంచిర్యాల డిసిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఏసీపీ కార్యాలయం, బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయం, తాళ్లగురిజాల, బెల్లంపల్లి 1,2 టౌన్ పోలీస్ స్టేషన్ లను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పోలీస్ సిబ్బంది ఆయనకు పూల మొక్కను నిచ్చి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఆయన ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి, పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిస్థితులు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అష్ఫలూద్దీన్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, తాళ్ల గురిజాల ఎస్ఐ నరేష్ కుమార్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

బాలకార్మికుల వివరాలు తెలిస్తే, సమాచారం ఇవ్వండి

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బాల కార్మికుల సంరక్షణ కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. జూలై 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-నిర్వహణ గురించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ అధ్యక్షతన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్-టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్,వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం శ్రీనివాస్ ఐపిఎస్ మాట్లాడుతూ, గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలని, గతంలో రెస్క్యూ చేసిన పిల్లల పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి, వారిని మరల స్కూల్ లలో చేర్పించాలని,ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లలను గుర్తించి, వారిని సంబందిత ఆసుపత్రిల్లో చేర్పించి, పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలని తెలిపారు. ప్రతి దుకాణం వద్ద "ఇచ్చట బాల కార్మికులు పనిచేయడం లేదు" అనే బోర్డులు ఏర్పాటు చేయించాలని సూచించారు. బాల్య వివాహాల చేయడం నేరమని,బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెలు, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో పని చేసిన, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పి పోయిన, వదిలి వేయ బడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి,వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి,వారికి అప్పగించాలని లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం చేయాలని సూచించారు. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన, తప్పిపోయిన, గుర్తించబడని పిల్లలను గుర్తించ డానికి "దర్పన్" అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నామన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, తగిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ -లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వ హించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-నిర్వహించి, బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వ హించాలని కోరారు.పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బల వంతంగా పని చేయించిన,తప్పిపోయిన,వదిలి వేయ బడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు,1098 లేదా డయల్ 100,స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, సిసియస్ ఏసిపి వెంకటస్వామి, పెద్దపల్లి, మంచిర్యాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్లు శ్రీధర్, వహీద్, మంచిర్యాల డిడబ్ల్యూఓ చిన్నయ్య, మంచిర్యాల డిఎంహెచ్ఓ వినీత, పెద్దపల్లి డిప్యూటీ డిఎంహెచ్ఓ కృపరాణి, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన జనక్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మంగళవారం రాష్ట్ర కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్ చైర్మన్, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ)సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ మంగళవారం హైదరాబాద్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బొగ్గు గనుల గురించి పలు విషయాలతో పాటు కేంద్ర వైఖరిపై చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో బొగ్గు గనులు సింగరేణికే దక్కేలా చూడాలని మంత్రిని కోరారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు వంటి విషయాలపై సైతం చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సిఎండి బలరాం నాయక్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి ఆర్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా నిర్మాణ పనులను పూర్తి చేయాలి... వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో సీసీ రోడ్ల కొరకు గతంలో నలభై లక్షల రూపయులు నిధులు మంజూరై,ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. సిహెచ్. భాస్కర్, అగ్రవాసు, సంగమేష్, మోజెస్, శ్రీనివాస్ కాలనీ వాసులు పాల్గొన్నారు..

నీట్‌పై లోక్‌సభలో చర్చ పెట్టండి ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ: నీట్ వివాదంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌కు సంబంధించిన అంశంపై చర్చించడానికి ప్రతిపక్షం చేసిన అభ్యర్థనను జూన్ 28న, సోమవారం కూడా పార్లమెంట్ ఉభయ సభలలో తిరస్రించారని ఆయన తెలిపారు. ఈ అంశాన్ని ప్రభుత్వంతో చర్చిస్తానని లోక్‌సభ స్పీకర్ ప్రతిపక్షానికి హామీ ఇచ్చారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశానికి నిర్మాణాత్మక పరిష్కారాన్ని కనుగొనడానికి చర్చించాలన్నదే తన లక్షమని ఆయన చెప్పారు. నీట్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని తాను అభ్యర్థించడానికే తాను ఈ లేఖ రాస్తున్నానని రాహుల్ తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల సంక్షేమంపైనే తమ ఆందోళనంతానని ఆయన పేర్కొన్నారు. ఇతర పరీక్షలను వాయిదా వేయడం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌ను మార్చడం వంటి ప్రభుత్వ చర్యలు మ కేంద్రీకృత పరీక్ష విధానంలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని రాహుల్ పేర్కొన్నారు.

రైతు ఆత్మహత్య ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఆరా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బొజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య.తన పొలం కొందరు నాశనం చేశారంటూ వారిపై పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని మనస్తాపం తో సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య కు పాల్పడ్డ రైతు ప్రభాకర్ఆత్మహత్య ఘటన పై తీవ్రంగా స్పందించిన మంత్రి తుమ్మల .ఆత్మహత్య ఘటన పై విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు.విచారణ జరిపి తక్షణమే నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని రెవిన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు రైతులు పొలం పంచాయితీల కోసం ఆత్మహత్య లకు పాల్పడవద్దని మంత్రి తుమ్మల విజ్ఞప్తి గ్రామాల్లో పొలం పంచాయితీల పై ప్రత్యేక దృష్టి కాంగ్రెస్ పాలనలో రైతులకు న్యాయం జరుగుతుంది.

4న కేజీ నుండి పీజీ వరకు విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చెయ్యండి

ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జి.కార్తీక్

నీట్, నెట్ పరీక్షలను రద్దు చేసి రీ ఎగ్జామ్స్ నిర్వహించాలి, ఎన్ టిఏ సంస్థని రద్దు చేయాలి : ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జి.కార్తీక్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఈ నెల 4న జరిగే విద్యా సంస్థల బంద్ నీ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.కార్తీక్ మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జి తో విచారణ జరిపించి,నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఏ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నీట్ విద్యార్థుల పట్ల ఎన్ డి ఏ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ, విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో జూలై 4వ తేదీన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను జయప్రదం చేయాలి అని పిలుపునిచ్చారు.నీట్(నీట్) పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే మొన్న దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి- ఎన్ఎటి యూ జి సి -ఎన్ఇటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి-ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల నుంచి ఇప్పటివరకు విద్యార్థి సంఘా నేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వక్రీకరణ ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రాలే నిర్వహించేలా అప్పజెప్పాలి. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొవాలి, డిమాండ్ చేశారు. 04న జరిగే బంద్ ను విజయవంతం చేయాలనీ పాఠశాలల,కళాశాల యజమాన్యం సహకరించి స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు,నితేష్, అరుణ్ , చంద్ర పాల్గొన్నారు..

తల్లినీ గెంటి వేసి ఇంటికి తాళం వేసి

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె తల్లినీ గెంటి వేసి ఇంటికి తాళం వేసిన, ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళ వారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ భర్త ఎర్ర వెంకట్ రెడ్డి కి కొడుకులు, కుతురులు ఎవరు లేక స్వంత భావ కొడుకు అయిన ఎర్ర శ్రీనివాస్ రెడ్డి నీ చేర దీసి ఆదరించిన వృద్ధ దంపతులు. రెక్కల కష్టంతో వారసత్వంగా వచ్చిన సుమారు 14 ఎకరాల 36 గంటల వ్యవసాయ భూమి , ఇంటి స్థలం 8 గుంటలు కాగా వ్యవసాయ భూమి నీ తల్లి దండ్రులకు తెలియకుండా ఉన్న మొత్తం భూమిని ఎర్ర శ్రీనివాస్ రెడ్డి తన పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయమై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా ఆరు నెలలు కాలంలో పూర్తిగా మార్పిస్తానని చెప్పి నేటికీ మార్పు చేయలేదని గత నెల 13న తహసీల్దార్ కార్యాలయం ముందు వృద్ధు రాలు అయిన ఎర్ర కమలమ్మ పురుగుల మందు డబ్బా తో నిరసన చేపట్టడంతో స్థానిక తహసీల్దార్ మా పరిధి లో ఈ సమస్య పరిష్కారం కాదని కోర్టు కి వెళ్లండి అంటు సమాధానం ఇచ్చినట్లు వృద్ధురాలు వాపోతు తెలిపింది. ఇట్టి విషయమై రావి పహాడ్ గ్రామానికి వెళ్ళి పలువురిని వివరణ కోరగా గ్రామంలో పెద్దలు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి బతుకు దెరువు కోసం రావి పహాడ్ గ్రామానికి వచ్చాడని ఇస్తాళ్ళ పురంలో రాజకీయ కక్ష్యలతో రగిలిపోతున్న సమయం లో స్వంత బాబాయ్ పిన్ని వాళ్ళు ఉన్నారని వచ్చిన సమయం లో చదువు కోసం కొంత డబ్బు సహాయం కావాలని వడ్డీకి డబ్బులు తీసుకొని చదువుకొని ఉద్యోగం వచ్చాక తీసుకున్న ప్రతి పైసా ఇస్తానని కాగితం రాసి ఇచ్చాడని కొంత కాలం తరువాత బాబాయ్ ఎర్ర వెంకట్ రెడ్డి చావుకు కారణం అయినట్లు ఎర్ర కమలమ్మ తెలియ జేస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. వృద్ధు రాలు అయిన కమలమ్మ అనారోగ్యం పాలు కావడం తో కమలమ్మ బంధువులు సుమారు 18 రోజులు దవాఖాన లో ఆరోగ్యం మెరుగు పడ్డాక తిరిగి ఇంటికి వచ్చినట్లు తెలిపారు తినడానికి తిండి లేక ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ నెలకు రెండు వేలతో కాలం గడుపుతుందని తన స్వంత ఇంటిలో సుమారు 215వరి ధాన్యం బస్తాలు ఉండగా కేవలం 185 వడ్ల బస్తాలు ఉన్నాయని బోరున విలపిస్తూ ఎర్ర కమలమ్మ పెద్దలకు తెలిపినట్లు చెప్పారు కమలమ్మ నివసిస్తున్న తన స్వంత ఇంటి నుంచి గెంటి వేసి ఇంటికి తాళం వేశారని గ్రామం లో కొంతమంది రాజకీయ నాయకుల సహకారం తో జిల్లాలో ఉన్న పెద్ద నాయకుల సహకారం తో శ్రీనివాస్ రెడ్డి కి ఎదురు వెళ్లిన వారి పై బెదిరింపు లకు పాలు పడుతున్నారని ఇంత దారుణం జరుగుతున్న అక్రమాలను పోలీసు అధికారు లకు పిర్యాదు చేసిన స్పందించడం లేదని పలువురు తెలిపారు ఈ విషయం ఎటు వైపు దారి తీస్తుందో వేచి చూడాలి మరి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా రాజ్ కుమార్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సోమవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ భవన్ లో నిర్వహించిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో హయత్ నగర్ కు చెందిన రాజ్ కుమార్ యాదవ్ కు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఓ బి సి చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ చేతుల మీదుగా హయత్ నగర్ మునగనూరు గ్రామానికి చెందిన రాజ్ కుమార్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సరోజ్ భాయ్, కర్ణాటక ఇంచార్జ్ మురళీకృష్ణ, చెన్నై రాష్ట్ర ఇంచార్జ్ కేతువురి వెంకటేష్ చేతులమీదుగా యాదవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కార్పొరేటర్ రాగుల

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేశవ్ పాటిల్ ను మంగళవారం ఆయన కార్యాలయంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ హరి,నాగార్జున నగర్ కాలనీ మోహన్ రెడ్డి,వెంకటరమణ కాలనీ నవీన్,మల్కాజ్ నగర్ కాలనీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 03-07-2024

జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్‌తో కలసి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెంనవ జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంతా కేశవ్ పాటిల్(ఐఏఎస్) మొదటిసారిగా హయత్ నగర్ డివిజన్ లో హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లతో కలిసి సోమవారం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కుమ్మరి కుంట చెరువు కట్టపై వాహనదారులు బాటసారులు రాకపోకలు కొనసాగించేలా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ హయత్ నగర్ లో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని హయత్ నగర్ ఆడపడుచుల సౌకర్యార్థం కుమ్మరి కుంట వద్ద బతుకమ్మకొలను ఏర్పాటు చేయాలన్నారు. బాతుల చెరువు సుందరీకరణ లో భాగంగా చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, నగర శివారు ప్రాంతమైన హయత్ నగర్ డివిజన్ అభివృద్ధిలో వెనుకంజలో ఉందని మౌలిక వసతుల కల్పనకు అభివృద్ధికి ప్రధమంగా ప్రాధాన్యత ఇవ్వాలని,హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ కు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ రమేష్ బాబు,డిఈ దామోదర్ రావు, టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని,ఏఈ చంద్ర శేఖర్,శానిటేషన్ డి ఈ లావణ్య,ఏంటోమలజీ డి ఈ రవీందర్,ఎలక్ట్రికల్ డిఈ పున్న నాయక్,బీజేపీ సీనియర్ నాయకులు,బిజెపి పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నలుగురుపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కొమ్ము రాజేష్ అనే వ్యక్తి ఇంటికి వెళ్లి, దాడికి ప్రయత్నించిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, లొడం రాజకుమార్ కు కొమ్ము రాజేష్ కు మధ్య భూమికి సంబంధించిన లావాదేవీల విషయంలో కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై మాట్లాడుకునేందుకు రావాలంటూ రాజేష్ చెప్పాడు. ఈ క్రమంలో కోపంతో అక్కడికి వెళ్లిన రాజకుమార్ కు రాజేష్ కనిపించకపోవడంతో సీసీ కెమెరా పగలగొట్టి, ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి, దాడికి ప్రయత్నించి, బూతులు తిట్టారు. కొమ్ము రాజేష్ ఫిర్యాదు మేరకు ఊరు మందమర్రి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ అలియాస్ సది, అరుణ్, ముజాహిద్, భీం సేన్ లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరి వేసుకొని మహిళ మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో ఓమహిళ అనుమాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన 58 సంవత్సరాల వయస్సుగల రాయ అంబుబాయి అనే మహిళ ఒంటరిగా జీవిస్తుంది. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న అంబుబాయి మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని వెళ్ళాడుతున్నట్లు స్థానికులకు కనబడంతో పోలీసులకు సమాచారం అందించారు.దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మహిళ మృతిపై అనుమానాలు...?పోచారం గ్రామంలో మృతి చెందిన అంబుబాయి అనే మహిళ మృతిపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇంట్లో ఉరి వేసుకున్న తీరు,కాళ్ళు వేలాడుతున్న తీరు చూస్తే ఆమె మృతిపై అనుమానం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అంబుబాయికి నా అనేవారు లేక ఇంట్లో ఒంటరిగా జీవిస్తుంది. ఈ క్రమంలో ఒకరోజు ముందు దూపల్లి బ్యాంకులో తన అకౌంట్ లో నుండి కొంత మొత్తాన్ని డ్రా చేసినట్లుగా తెలిసిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇంతలోనే అనుకోకుండా అంబుబాయి అనుమాస్పదంగా మృతి చెందిందని వారు పేర్కొన్నారు.

గూరాచారి జోషి పదవి విరమణ

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

విద్యార్థులు విద్యను అభ్యసించి కష్టపడి చదివితే గొప్ప ఉద్యోగులు అవుతారని అందుకు నిదర్శనం ప్రధానోపాధ్యాయులు గూరాచారి జోషి..

ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూరాచారి జోషి పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు గూరా చారి జోషి ఉపాధ్యాయుడిగా చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పాఠాలు చెప్పిన మహానుభావుడని అంచలంచలుగా ఎదుగుతూ ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారని అన్నారు.ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివితే కచ్చితంగా ఉన్నత ఉద్యోగాలు అందుకోవచ్చని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు....

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి

అధికారులతో వార్డు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం లో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పేర్కొన్నారు ప్రజలు సమస్యలను ప్రస్తావించిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. నిధులు అవసరమైన చోట పనులు కొంత ఆలస్యమైనా పర్వాలేదు కానీ నిధులతో పనిలేని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్లో మంగళవారం ఆయన డిప్యూటీ కమిషనర్ రమేష్, టౌన్ ప్లానింగ్ ఇతర అధికారులతో వార్డు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను లేవనెత్తారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం పై సమావేశంలో విమర్శలు వెల్లువెత్తాయి మాజీ కార్పొరేటర్ సయ్యద్ బాబు మాట్లాడుతూ పాండురంగ నగర్ లో వంద ఫీట్ల రోడ్ స్థలంలో బిల్డింగ్ కు అనుమతి ఎలా ఇస్తారని అధికారులను నిలదీశారు. సర్వే నెంబర్లు సైతం మార్చి భవనాలకు అనుమతులు ఇవ్వడంపై స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ జరుగు తోంది. సఫ్దర్ నగర్ చెరువు నాలాను బస్తీలోకి మలుపు తిప్పడం ద్వారా అక్కడ ఇళ్లలోకి వరద నీరు ప్రవహించి స్థానికులు ఇబ్బంది పడుతున్నారని బండి రమేష్, ఆందోళన వ్యక్తం చేశారు దీనిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కు సూచించారు. కాంగ్రెస్ నాయకురాలు రేష్మ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ లో లెక్కకు మిక్కిలి ఐదు, ఆరు అంతస్తుల అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని వీటికీ అనుమతులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే చెత్త వేయడంతో భరించలేని దుర్గంధం వ్యాపిస్తుందని, చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క ద్వారా దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు అధికారులకు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మోయునుద్దిన్, లక్ష్మయ్య, విట్టల్ రెడ్డి, జమీర్ పాల్గొన్నారు....

పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి...

రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు. మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా నాయకులు అల్లాపూర్ డివిజన్ నివాసి పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసినటువంటి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేశారు, వడ్డేపల్లి రాజేశ్వరరావు శ్రీనివాస్ యాదవ్ ని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మా మిత్రుడు, సోదరుడు, సేవా భావం కలిగి ఉన్నవాడు అనేక ధార్మిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి గుర్తింపును, సంపాదించుకున్నటువంటి మా శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి మరొకసారి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి యాదవ్, అల్లాపూర్ డివిజన్ బిజెపి నాయకులు, మీడియా మిత్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

ఇదే చివరి సర్వ సభ్య సమావేశం..

జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల సమన్వయం మరువలేనిది

జిల్లా చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అధ్యక్షతన మెదక్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో జరిగింది.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సంజీవ్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి లు హాజరయ్యారు. నర్సింగి ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, స్టాఫ్ కొరత కూడా కేంద్రంలో ఉందని జడ్పీటీసీ కృష్ణా రెడ్డి తెలిపారు. పల్లె దవాఖానకు కూడా ప్రారంభం కాలేదని ఎంపీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇద్దరు స్టాఫ్ నర్సుల ను నియమించాలని కోరారు. నర్సుల నియామకం ప్రక్రియ సాగుతుందని, త్వరలో ఏర్పాటు చేస్తామని జిల్లా వైద్యాధికారి చెప్పారు. నిజాంపేట పీహెచ్సీకి స్టల సేకరణ చేసి ప్రభుత్వం నుంచి రూ .1.5 కోట్లు మంజూరైన పనులు మాత్రం ఐదేళ్లుగా సాగడం లేదని జడ్పీటీసీ పంజా విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీకాలం ముగింపుకు వచ్చిన పీ హెచ్ సి నిర్మాణం కాలేదని అన్నారు. జిల్లాల్లో చిలిపి చెడ్, నిజాంపేట లలో త్వరలో మొదలు పెడుతమని వైద్యాధికారి తెలిపారు నర్సింగి, జప్తి శివునూర్ లలో సబ్ సెంటర్ లు మంజూరైన ఏర్పాటు లో జాప్యం ఎందుకని జడ్పీటీసీ ప్రశ్నించారు. తూప్రాన్ బ్లడ్ యూనిట్ లో తగిన సిబ్బందిని నియమించాలని జడ్పీ చైర్ పర్సన్ కోరారు. మెదక్ లో డయాలసిస్ రోగుల కోసం ఏర్పాటు చేసిన కేంద్రం లో పారిశుధ్యం దారుణంగా ఉందని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి అన్నారు. పారిశుధ్యం, మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం వల్ల డయాలసిస్ కు వచ్చే వారు మరింత రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. డయాలసిస్ కేంద్రంలో కరెంట్ సమస్య కూడా ఉందని, డయాలసిస్ రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. విద్యుత్ తీగలు నేలకు తాకుతూ ప్రమాదకరంగా ఉన్నాయని చిలిపి చెడ్ ఎంపీపీ తెలిపారు. శివ్వంపేట మండలం లో వెంచర్ యాజమాన్యం పొలాల్లోకి వెళ్లకుండా దారి మూసి వేసి, రైతు పొలాలకు విద్యుత్ కట్ చేస్తే ఎందుకు చర్యలు తీసుకోడం లేని ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రశ్నించారు. రైతులకు ఇబ్బందులు పెడుతున్న వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని ట్రాన్స్ అధికారులు తెలిపారు. జనవరి నుంచి ఇప్పటి వరకు విద్యుత్ మెటీరియల్ డ్రా కావడం లేదని, ఎలా అయితే ఎలా విద్యుత్ సమస్యలు తీరుతాయని సునీతా రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ డిడి లు చెల్లించిన కనెక్షన్ ఇవ్వడం లేదని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెద్ద శంకరం పేట లో విద్యుత్ అధికారి శంకర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, ఐరెన్ స్తంభాల వద్ద సిమెంట్ పోల్స్ వేయాలని చెప్పిన ఇప్పటివరకు వేయలేదని పెద్ద శంకరం పేట ఎంపీపీ తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశాలకు సైతం వచ్చి సమస్యలు వినడం లేదన్నారు. వెంటనే శంకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడుల్లో టాయిలెట్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. కొన్ని స్కూల్స్ వద్ద ఉన్న నిర్వహణ సక్రమంగా లేదని, మరి కొన్ని స్కూల్స్ లోమరుగుదొడ్లు లేవని అన్నారు. అమ్మబడి, మన ఊరు మన బడిలో నిర్మాణం చేస్తున్నామని, త్వరలో పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు. టాయిలెట్స్ నిర్వహణ కోసం స్కావెంజర్స్ ను తప్పని సరిగా నియమించాలని కోల్చారం ఎంపీపీ మంజుల కోరారు.జొన్నల తూకం లో 8 కిలోల తరుగు ఎందుకు..? : సంజీవ రెడ్డి, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే జొన్నలు, వరి తూకం లో తరుగు పేరుతో కిలోల కొద్ది కొల్లగొడుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. జొన్నలకు 8 కిలోలు, వరి తూకంలో నాలుగు కిలోలు తరుగు తీస్తున్నారని, వారి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారాలను కోరారు. విద్యుత్ డిడి లు చెల్లించిన వారికి స్థంబాల ఎస్టిమేషన్ లో అత్యధికంగా వేస్తున్నారని, లక్ష ఖర్చు అయ్యే చోట నాలుగు లక్షలు చూపిస్తూ రైతుల వద్ద దోచేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.సిద్దిపేట కు విద్యుత్ మెటీరియల్ గోదాం తరలింపు నిలిపివేయాలి: సునీతా రెడ్డి సంగారెడ్డి లో ఉన్న విద్యుత్ మెటీరియల్ గోదాం ను సిద్దిపేట కు తరలించి ఉత్తర్వులను నిలిపి వేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి మెదక్ జిల్లా ఏర్పాటు జరిగిన తర్వాత సంగారెడ్డి లో మెదక్ విద్యుత్ మెటీరియల్ గోదాం ఉందని, కానీ ఇప్పుడు సిద్దిపేట కు తరలించడం వల్ల ఇబ్బందులు వస్తాయని అన్నారు. అలాగే మెదక్ జిల్లా కేంద్రంలో గతంలో సేకరించిన స్థలం లో నూతన గోదాం నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేశారు. ద్యుత్ కోతలు జిల్లాలో లేవు: కలెక్టర్ విద్యుత్ కోతల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని సభ్యులు సభలో ప్రస్తావించగా ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి మాట్లాడారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని స్పష్టం చేశారు. గతంలో ఎంత విద్యుత్ వాడకం ఉండేదో ప్రస్తుతం కూడా అంటే ఉన్నట్టు ఆన్ లైన్ లో వివరాలు సేకరించినట్లు చెప్పారు. లోకల్ గా వచ్చే విద్యుత్ సంస్థలు, ఈదురు గాలుల వల్ల వచ్చే అంతరాయం మినహా విద్యుత్ కోతలు లేవన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉత్పన్నం అయితే తన దృష్టికి తీసుకురావాలని, లేకపోతే టోల్ ఫ్రీ కి కాల్ చేయాలని చెప్పారు.పైరవీలు చేసిన వారికే అంబులెన్స్...? : ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి ప్రభుత్వ అంబులెన్స్ లీడర్ లు వచ్చి పైరవీ చేస్తేనే అందుబాటులోకి వస్తున్నాయని, లేకుంటే పేదలకు అంబులెన్స్ సేవలు అందడం లేదని సుభాష్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లాలో ఉన్న అంబులెన్స్ లు ఎందుకు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండటం లేదని, అది కూడా నేతలు వచ్చి పైరవీ చేస్తేనే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల రోగుల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ లు అందేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. జిల్లాలో అవసరమైన అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే జిల్లాలో చాలా ఫెర్టిలైజర్ షాప్ ల్లో కల్తీ గడ్డి, ఇతర రసాయన ఎరువులు విక్రయిస్తున్నారని తెలిపారు. షాప్ ల వద్దకు వెళ్లి కొనుగోలు చేసిన రసాయనాలు కల్తీ గా వస్తున్నాయని, కనీసం బిల్లులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. కల్తీ రసాయనాలు విక్రయిస్తున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీసీఈవో ఎల్లయ్య తో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా కు చెందిన పలు శాఖల అధికారులు హాజరయ్యారు.జడ్పీ చైర్ పర్సన్ తో పాటు సభ్యుల కు ఘన సన్మానం జిల్లా పరిషత్ పాలక వర్గం పదవి కాలం ముగియనుండడంతో జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ తో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీ లను ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సభ్యులను శాలువాలు, మెమోంటో లతో సన్మానించారు. ఐదేళ్ల పదవీకాలం ముగింపు సందర్భంగా ప్రసంగించారు. స్నేహపూర్వక వాతావరణంలో సమావేశాలు జరిగిన తీరును గుర్తు చేసుకున్నారు. అధికారులు, సభ్యులు ఎంతగానో సహకరించారని చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అన్నారు.

అందుకే ఆ మట్టిని తిన్నాను : రోహిత్

హైదరాబాద్: టి20 వరల్డ్ కప్ టీమిండియా గెలిచిన తరువాత క్రికెట్ అభిమానుల ఆనంధానికి అవధులు లేకుండాపోయాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్ధిక్ పాండ్యా భావోద్వేగానికి లోనయ్యారు. రోహిత్ వరల్డ్ కప్ సాధించాలనే కలను నేరవేర్చుకున్నారు. వరల్డ్ కప్ గెలిచిన రోజు రాత్రి నిద్రపోకుండా టీమిండియా జట్టు సంబరాలు చేసుకుంది. ఫైనల్ మ్యాచ్ గెలిచిన తరువాత రోహిత్ శర్మ పిచ్‌లోని మట్టి తీసుకొని తిన్నాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మట్టి ఎందుకు తిన్నాను అనేదానిపై వివరణ ఇచ్చాడు. బార్బడోస్ పిచ్‌పై టి20 వరల్డ్ కప్ గెలిచామని, ఈ పిచ్ తనకు ఎంతో ప్రత్యేకమైందని, పిచ్‌ను జీవితాంతం గుర్తు చేసుకుంటానని, పిచ్‌ను తనలో భాగం చేసుకునేందుకు పిచ్‌పై ఉన్న మట్టిని నోట్లో వేసుకున్నానని రోహిత్ చెప్పారు. టి20 వరల్డ్ కప్ సాధించామనే ఫీలింగ్ నమ్మశక్యంగా లేదని, ఫైనల్ మ్యాచ్ ముగిసినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక కలలా ఉందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని పూర్తి ఆస్వాదించానని రోహిత్ తెలియజేశారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం కు చెందిన రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.ఈ మేరకు అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రభాకర్ మృతిపై పలువురు మంత్రులు స్పందించివిచారణ వేగవంతం చేయాలని ఆదేశించగా,తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం రెస్పాండ్ కావడంతో ప్రభాకర్ సూసైడ్ ఇష్యూను పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దటూరుకు చెందిన ప్రభాకర్ అనే రైతు తన భూమిని కొందరు కబ్జా చేశారని పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆవేదనతో సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ వీడియో సోషల్ మీడియలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు.దీంతో రంగంలోనే దిగిన ప్రభుత్వం ప్రభాకర్ సూసైడ్‌పై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది.

దాతృత్వాన్ని చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి

బాలుడి వైద్య ఖర్చులకు రూ. 50 వేల ఆర్థిక సహాయం

కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తన కుమారుడి పేరు మీద ఏర్పాటు చేసిన ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, ఎంతోమంది పేద విద్యార్థులకు అండగా నిలిచి, నిరుపేదల ఆపద్బాంధవుడు అని పేరుగాంచి, పేద ప్రజల మన్ననలు పొందిన రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని అడ్డగూడూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన పరిగల మధు కుమారుడు యశ్వంత్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి సందీప్ రెడ్డి మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాలుడి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని నింపిన మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ నెల 4న చలో ఖమ్మం

కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సభ ను జయప్రదం చేయండి

దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

తెలంగాణ సాయుధ రైతాంగ వీరోచిత పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా పటేల్ పట్వారీ దోపిడీదారులకు వ్యతిరేకంగా మహత్తరంగా జరిగిందని అందులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఈ నెల 4 వ తేదిన ఖమ్మంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ... హైదరాబాద్ రాజ్యంలో నిజాం నవాబు అరాచకాలకు అకృత్యాలకు అన్యాయాలకు దోపిడీ పీడన అణచివేతలకు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం విరోచితంగా జరిగిందని అన్నారు.వేలాది మంది భూమిశిస్తులకు ఇంటి పన్నులకు లేవిగల్లాలకు వ్యతిరేకంగా దున్నేవాడిదే భూమి నినాదంతో జరిగిందని కొనియాడారు.దొరలు, పటేల్ పట్వారీలు,రైతుల భూములు గుంజుకుని తమ భూముల్లో తమనే కూలీలుగా మార్చుకుని వెట్టి చాకిరీ చేయించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా మహిళలపై అత్యాచారాలు హత్యలు దోపిడీలు నిత్యకృత్యమయ్యాయని పటేల్ పట్వారీ వ్యవస్థ ఫ్యూడల్ వ్యవస్థ తెలంగాణ సమాజాన్ని భ్రష్టు పట్టిందని దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి నిజాం నవాబు నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసుకున్నారని కొనియాడారు. కడవెండి గ్రామంలో విసునూరు దేశముఖ్ దొరలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో దొడ్డి కొమురయ్య ముందువరుసలో ఉండి దొరలు,దొరసాని గుండాలు తుపాకులతో కాల్పులు జరిపితే అమరుడయ్యాడు అన్నారు.దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ సమాజం ఉన్నంతవరకు చరిత్రపుటల్లో భద్రంగా ఉంటుందని తెలిపారు.దేశంలో మోడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు రైతు చట్టాలకు కార్మిక చట్టాలు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు, ప్రజల నడ్డి విరిచే నిత్యావసర ధరలు రోజురోజుకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరిగిపోతున్నాయని దీంతో ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారిపోతుందని దీనికి కారణమైన పాలకులకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ నేల 4వ తేదిన ఖమ్మం లో జరిగే సభను విజయవంత చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజిన్ కార్యదర్శి సంపేట కాశయ్య,సిలివేరు జానయ్య, రమేష్,వేముల గణేష్,మందడి శ్రీధర్,మద్ది శ్రీను,ధర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 2 లక్షల రుణ మాఫీను రెండు నెలల లోపు అందిస్తాం..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డోర్నకల్ మండలం చాప్లా తండా గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు డిజైన్ ను మ్యాప్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. ఈ ప్రాజెక్టు సందర్శన లో బాగంగా మీడియా తో ముచ్చటించారు. రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రుణ మాఫీ ను రెండు నెలల లోపు అందిస్తాం అన్నారు. ఈ ప్రభుత్వంలో విద్య కు పెద్ద పీట వేస్తున్నాం .పెద్దవాళ్ళకి వైద్యం చేసే కార్యక్రమాన్ని ఆరు గ్యారంటీ లలో బాగంగా పెదోళ్ళకి అండగా ఉంటాం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం వచ్చి 90 రోజులలో సుమారు 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల మవుతుందన్నారు.సీతారామ ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం తోడేళ్ళ గూడెం లోని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ పనులను పరిశీలించారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టకపోవడం వలన సాగునీటి సరఫరా జరిగే పరిస్థితి లేదన్నారు. ఆగస్టు వరకు ఖమ్మం జిల్లాలో రెండు మైనర్ ప్రాజెక్టు లకుగోదావరి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వివరించారు. ముఖ్యమంత్రి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరు అందించేందుకు ఈనాడు ప్రాజెక్ట్ను పూర్తి చేసే దిశలో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మొదటి లిఫ్ట్ లో కూడా వెట్ రన్ నాలుగు రోజుల క్రితం ట్రయల్ వేయడం జరిగిందని, పాలేరు దాకా నీళ్ళు రావాలి అంటే మద్యలో కొన్ని ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న టెండర్ల ను యుద్ధప్రాతిపదికన ఫైనల్ చేయాలన్నారు. ఆగష్టు 15 లోపు నాగార్జున సాగర్ ఆయకట్టులో సూమారు ఒక లక్షా యాభై అయిదు వేల ఎకరాలని, మీడియం ప్రాజెక్ట్ లైన వైరా,లంకా సాగర్ రెండు ప్రాజెక్ట్ పరిదిలో ఉన్న ఆయకట్టుతో పాటు మైనర్ ఇరిగేషన్ లో ఉన్న ఆయకట్టు చెరువులను కూడా లింక్ కెనాల్ ను అనుసంధానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీవో ఎల్.అలివేలు, అదనపు ఎస్పీ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొనారు.

జిపి కార్మికుల వేతనాలకై దశల వారి ఆందోళనకు సిద్ధం కండి

ఐఎఫ్ టీయు రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపెల్లి రవి

టైమ్స్ఆఫ్ వార్త - తొర్రూరు:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1276 గ్రామపంచాయతీలలో పనిచేస్తన్న 60 వేల మందికీ బకాయి పడ్డ వేతనాలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరులోని ఐఎఫ్టీయు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ..... ప్రతినెల మొదటి తారీకున ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి వేతనాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నుంచి పది నెలల వరకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయటానికి దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జూలై 5న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నాలు, జులై 11న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ దశల వారి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ డిమాండ్లను వినేటట్టుగా ఉద్యమించాలన్నారు. అర్హులైన వారందరినీ పర్మినెంట్ చేస్తూ పెరిగిన ధరలకు అనుగుణంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 సవరించి పెరిగిన జనాభా కను గుణంగా కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామపంచాయతీ కార్మికుడికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పై డిమాండ్ల సాధన కోసం జూలై 5న కలెక్టర్ కార్యాలయం ముందు జూలై 11న రాష్ట్ర కమిషనరేట్ ముందు జరుగు ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతానికి గ్రామపంచాయతీ కార్మికులు అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాడియ బీకు, మండల అధ్యక్షులు గుండాల సోమనరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్, వెంకన్న, యాకూబ్, రాము, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పుట్ట భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

విద్యా హక్కు చట్టం పైన గ్రామీణ ప్రాంత విద్యార్థులతల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం గా ఉందా...?లికార్పొరేట్ బడులలో 25శాతం సీట్లు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం ...! ప్రభుత్వం వీటి పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతుందా..?వీటి పైన జిల్లా స్థాయిలో ఉన్న విద్యాధికారులు డీఈవోలు ఎందుకు చర్యలూ తీసుకోరు..!నిరుపేద గ్రామీణ విద్యార్థులు అంటే ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యం..పుట్ట భాస్కర్ తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థ బలోపేతం కోసం తెచ్చినటువంటి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం కొన్ని నియమ నిబంధనలును చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుంది విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలలో అలాగే కార్పొరేట్ పాఠశాలలలో 25% వరకు రిజర్వేషన్స్ ప్రకారం నిరుపేద గ్రామీణ విద్యార్థులకు సీట్లను కేటాయించవలసి ఉంది ఈ నిబంధనను ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలు కూడా పాటించడం లేదు.. దీనికి ముఖ్య కారణం విద్యా హక్కు చట్టంలో ఉన్నటువంటి ఈ నిబంధన పైన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు పూర్తిగా అవగాహన లేకపోవడమే ముఖ్య కారణం... 25% సీట్లలో కేవలం ఒకటవ తరగతిలో మాత్రమే ప్రవేశాలకు అనుమతి ఉంది ఒకసారి ఒకటో తరగతిలో జాయిన్ అయినటువంటి విద్యార్థి కొన్ని సంవత్సరాల వరకు అందులో ఉచితంగానే విద్యను అభ్యసించవలసి ఉంది..కానీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకి ఈ నిబంధన పైన ప్రభుత్వం ఎలాంటి అవగాహన కల్పించడం లేదు. అవకాశముండి కూడా విద్యార్థులు వారి ఉచితంగా చదువుకునే హక్కును కోల్పోతున్నారు...! ఇలా ముందుగా కార్పోరేట్ పాఠశాలలో చదువుకోవాలనుకునే నిరుపేద విద్యార్థులు గవర్నమెంట్ ఉన్నటువంటి వెబ్సైట్ ద్వారా వారి వివరాలను అందులో పొందుపరచుకోవాలి తరువాత వారికి వారి పరిధిలో ఉన్నటువంటి పాఠశాలల పేర్లను ఆ వెబ్సైట్ చూపిస్తుంది. అందులో మీకు నచ్చినటువంటి పాఠశాలల యొక్క పేర్లను ఎంచుకోవాల్సి ఉంటుంది అందులో డ్రా పద్ధతి ద్వారా మీకు పాఠశాలను ప్రభుత్వం కేటాయిస్తుంది పాఠశాలను కేటాయించిన ప్రభుత్వం వారికి ఉచితంగానే వారి యొక్క విద్యను అభ్యసించవలసిందిగా నిబంధన ప్రకారం సూచిస్తుంది...! ఈ చట్టం వచ్చి చాలా సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు ఎవరికి అవగాహన లేదు ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విద్యాహక్క చట్టం పైన విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలుగునాడు విద్యార్థుల సంఘం తరఫున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మాంటిసోరి స్కూల్ సీల్ తొలగించడంలో అంతర్యం ఏమిటి..?

టైమ్స్ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పుస్తక విక్రయ కేంద్రానికి సీజ్ చేసి రెండు రోజులు గడవక ముందుకే తొలగించడంలో ఆంతర్యం ఏమిటి అని తెలంగాణ విద్యార్థి పరిషత్ స్టేట్ కోఆర్డినేటర్ హరీష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులతోపాటు పుస్తకాలను విక్రయిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తున్నారనే ఆరోపణపై విద్యార్థి సంఘం నాయకులు వెళ్లి సందర్శించి డీఈఓ కు ఫిర్యాదు చేయడంతో వెంటనే సీజ్ చేయించారు అయినా రెండు రోజులు గడవక ముందుకే సిజ్ తొలగించడంలో ఆంతర్యంమేమిటో వివరించాలని ఆయన కోరారు. మండలంలో ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలను విక్రయిస్తూ విద్యార్థుల తండ్రులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయంపై అధికారులు స్పష్టమైన వివరణతో పాటు శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. ఇందుకు ఎంఈఓ ,డీఈవో లనుబాద్యులుగా చేస్తూ సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు నవీన్ వంశీ వేణు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 03-07-2024

అబద్ధాలు.. పిల్లచేష్టలు!

(మొదటి పేజీ తరువాయి)..

మెజారిటీ సీట్లు కట్టబెట్టారంటూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏపీలో ఎన్డీయేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. దేశంలో సుస్థిరతకు, నిరంతర సుపరిపాలనకు అవకాశం కల్పించారని అన్నారు.

విచ్ఛిన్నకర రాజకీయాలు..

అవినీతి కేసుల్లో రాహుల్ బెయిల్‌పై ఉన్నారని, పలు పరువునష్టం కేసులను ఎదుర్కొంటున్నారని, ఓబీసీలను అవమానపరిచినందుకు ఆయనకు శిక్షపడిందని మోదీ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ముందు క్షమాపణ చెప్పుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆర్థిక విధానాల ద్వారా అరాచకత్వాన్ని వ్యాపింపజేస్తున్నారని ఆరోపించారు. కులాలు, మతాలతో విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నెహ్రూ అవమానించారని, ఎన్నికల్లో ఓడించారని, జగ్జీవన్ రామ్ ప్రధాని కాకుండా ఇందిరా గాంధీ అడ్డుపడ్డారని, రాజీవ్ గాంధీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. తాము జమ్మూకశ్మీరులో 370 అధికరణను రద్దు చేశామని, ఒకప్పుడు రాళ్లు రువ్విన ప్రజలు ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ మాదిరి బుజ్జగింపు రాజకీయాలు కాకుండా అందరికీ న్యాయం చేయడమే తమ లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. అవినీతిని సహించబోమన్నారు. 25 కోట్లమంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేసినందుకే తాము మూడోసారి గెలిచామని తెలిపారు. అగ్నిపథ్ పథకంపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అబద్ధాలు ప్రచారం చేస్తోందని మోదీ మండిపడ్డారు. యువత సైన్యంలో చేరకుండా ఉండేలా తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. ఇందులో కుట్ర కోణం దాగి ఉందన్నారు. రక్షణ రంగాన్ని బలహీనం చేయాలన్న కుట్రతోనే అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. భారత సాయుధ బలగాలు బలోపేతమవ్వాలని కాంగ్రెస్ ఎన్నడూ కోరుకోదన్నారు. గతంలో అవసరమైన మేరకు సంస్కరణలు చేయకపోవడం వల్లే సాయుధ బలగాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నాయని చెప్పారు.

దేశ రక్షణకు సంబంధించిన విషయాలు బహిరంగంగా చెప్పకూడదన్నారు. అందుకే తాను స్పందించలేదని చెప్పారు. ఇక రఫేల్ యుద్ధ విమానాల విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేసిందని విమర్శించారు. మన బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేలా చూస్తున్నామని, అందులో భాగంగానే సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు. కాగా నీట్ ప్రశ్నపత్రాల లీక్ గురించి ప్రధాని మాట్లాడుతూ.. నేరస్థులెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అక్రమార్కులు ఎక్కడున్నా, ఎంత మంది ఉన్నా శిక్షించి తీరతామని, విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు.

ప్రతిపక్షాల నినాదాల నడుమే..

ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతున్నంత సేపూ ప్రతిపక్ష నేతలు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేశా రు. మణిపూర్‌పై మాట్లాడాలంటూ డిమాండ్ చేశారు. గందరగోళం మధ్యనే ప్రధాని తన ప్రసంగం ప్రారంభించి ముగించారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవాలని సభ్యులను రెచ్చగొడుతున్నందుకు స్పీకర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని పలుసార్లు మందలించారు.

100కి 99 కాదు.. 543కు 99

కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో వంద సీట్లు కూడా సాధించలేకపోయిందని మోదీ గుర్తుచేశారు. అయినా తాము గెలిచామన్న సంబరం వారిలో కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్నపిల్లవాడు సైకిల్ తొక్కుతూ కింద పడిపోతే అతని దృష్టి మళ్లించేందుకు అదిగో చీమ చనిపోయిందని సంతోషపెట్టే ప్రయత్నం చేస్తారని, కాంగ్రెస్ నేతలు కూడా రాహుల్‌ను అలాగే సంతోషపెడుతున్నారని వ్యాఖ్యానించారు. ఒక విద్యార్థికి 100కి 99 మార్కులు వస్తే అందరూ అభినందిస్తారని, కానీ.. అతనికి 543కి 99 మార్కులు వచ్చిన విషయం అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. అంతేగాక కాంగ్రెసను ఇతర పార్టీలపై ఆధారపడిన పరాన్న జీవిగా మోదీ అభివర్ణించారు. ముఖాముఖి పోరులో కాంగ్రెస్ విజయం సాధించలేదని, మిత్రపక్షాల భుజాలపై ఎక్కి కొన్ని సీట్లు గెలుచుకుందని చెప్పారు. ప్రజలు కాంగ్రెసను ప్రతిపక్షంలో కూర్చోమని తీర్పు ఇచ్చారన్నారు. ఆ విషయాన్ని ఇప్పటికైనా గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

హథ్రాస్‌లో ఘోరం..

(మొదటి పేజీ తరువాయి)..

ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభృతులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అక్కడి దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయని పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ తీవ్ర విషాద ఘటన పట్ల సీపీఐ(ఎం) తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇంతటి విషాదం చోటుచేసుకున్నదని, ఇకనైనా తగిన ప్రొటోకాల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సామాజిక మాధ్యమాల్లో సీపీఐ(ఎం) పోస్టు చేసింది. ఇంతటి ఘోరం జరిగినా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘటనాస్థలానికి వెళ్లలేదు. బాధితులకు తగిన సహాయం అందించాలంటూ సామా జిక మాధ్యమాల ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఆయన చేతులు దులిపేసుకున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

ఎవరీ బాబా?

ఇటా జిల్లా పాటియాలి తహసల్‌కు చెందిన బహదూర్ గ్రామానికి చెందిన భోలే బాబా గతంలో ఇంటెలిజెన్స్ బ్యూరో ఉద్యోగిగా పనిచేసినట్టు చెబుతారు. 26 ఏండ్ల క్రితమే ఆయన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి మతపరమైన సత్సంగాలు ప్రారంభించారు. ఆయనకు వెస్ట్రన్ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్నారు. మోడ్రన్ బాబాల మాదిరిగా కాకుండా బోలో బాబా సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటారు. బోలో బాబా సత్సంగ కార్యక్రమాలు ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ప్రతి మంగళవారం నిర్వహిస్తుంటారు. వీటికి పెద్ద సంఖ్యలో జనం హాజరవుతుంటారు. అయితే మంగళవారం వారిని మృత్యువు వెంటాడుతుందని ఊహించలేదు. ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. పోస్టుమార్టం నిర్వహించే ఆస్పత్రుల వద్ద కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన బంధుమిత్రుల అరణ్యరోదనలు మిన్నంటుతున్నాయి.

పనితీరు మార్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)..

పెంచుకోవడంతో పాటు సిబ్బంది పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేయాలని సూచించారు. ఐఏఎస్ అధికారులందరూ విధిగా ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు.

అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలో ఐదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయనీ, ఇకపై అధికారులు విధిగా పాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవనీ, వారి పని తీరు ఆధారంగానే తదుపరి ఉన్నతావకాశాలుంటాయని చెప్పారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సీఎం ఈ సందర్భంగా అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దనీ, సీఎం కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని ఆదేశించారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. స్థానిక ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని ఐఎఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా పర్యటనల షెడ్యూలు త్వరలోనే విడుదల చేస్తామని వారికి చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా దీక్ష విరమిస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)..

పరిష్కారం కోసమే చేశానని, ఇందులో రాజకీయాలు లేవని ఆయన తేల్చి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలంతా మరోసారి కేసీఆర్ ప్రభుత్వానికే ఓటు వేసి అధికారం ఇవ్వాలని అనుకున్నది నిజమేనని, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క లాంటి నాయకులు నిరుద్యోగుల వద్దకు వచ్చి నమ్మబలికారని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి రాగానే ఏటా రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని బాండ్ పేపర్‌పై గ్యారంటీ రాసిచ్చారని తెలిపారు. వారి మాటలు నమ్మి తాము గ్రామాల బాట పట్టి ఇంటింటికీ వెళ్లి తమకు ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓట్లు వేయాలని ప్రచారం చేశామని చెప్పారు.

తీరా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోనే తుంగలోకి తొక్కేసిందని, నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా, చులకనగా చూడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే ఏం చేయగలమో తెలిసొచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డికి రుచి చూపిస్తామని, లక్షలాది మంది నిరుద్యోగుల శక్తిని ప్రదర్శిస్తామని స్పష్టం చేశారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50శాతం రాయితీ కల్పించాలి

అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి : గౌటి రామకృష్ణ, సద్దాం

జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లండి

జర్నలిస్టులకు ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీని కల్పించాలని టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఆధ్వర్యంలో టీజేఎస్ఎస్ ప్రతినిది బృందం మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ల నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో జర్నలిస్ట్ ల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఫీజు ల సమస్య ను ఛైర్మన్ కి వివరించారు. ప్రస్తుతం ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉన్నాయని, వాటిలో పిల్లలను చదివిస్తున్న పేద, మధ్య తరగతికి చెందిన జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని వారి పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించాలని ఛైర్మన్ కి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను మీడియా అకాడమీ ఛైర్మన్ తో చర్చించారు. ముఖ్యంగా అక్రిడేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించాలని కోరారు. కొన్ని సంస్థలు ధనార్జనే ధ్యేయంగా అక్రిడేషన్ కార్డులను అమ్ముకుంటున్నా యని, అక్షరం ముక్కరాని వారు కూడా జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని తెలిపారు. దీనితో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరారు. టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ మాట్లాడుతూ తమ వినతులపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను మీడియా అకాడమీ ఛైర్మన్ తో చర్చించామని వెల్లడించారు. జర్నలిస్టులకు ఫ్రీ టోల్గేట్ అమలు తో పాటు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సద్దాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు చాలా ఇబ్బందులు కలిగాయని ప్రస్తుతం రేవంత్ సర్కార్ ఈ సమస్యలపై దృష్టి సారించి తీర్చాలన్నారు. అదే విధంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామని సద్దాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ యాలాల, జాయింట్ సెక్రెటరీ శంకర్, ఉపాధ్యక్షుడు వెంపటి విజయ్ కుమార్, కోశాధికారి సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణమోహన్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సిద్ధార్థ్, అబ్బాస్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

హిందువులకు క్షమాపణ చెప్పాలి: కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభలో విద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్‌గాంధీ యావత్ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. లోక్‌సభలో విపక్ష నేత హోదా చాలా బాధ్యతాయుతమైనదని, పేదల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. కానీ రాహుల్‌గాంధీ తన విద్వేషపూరిత ప్రసంగాలకు లోక్‌సభను వేదికగా వాడుకోవడం దురదృష్టకరమని వెల్లడించారు.

రాహుల్ వ్యాఖ్యలపై బన్సూరీ స్వరాజ్ నోటీసు

తన ప్రసంగంలో రాహుల్ గాంధీ తప్పులు మాట్లాడారని పేర్కొంటూ లోక్‌సభలో బీజేపీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ మంగళవారం నోటీసు ఇచ్చారు. తన నోటీసును పరిగణనలోకి తీసుకోవాలని ఆమె స్పీకర్ ఓం బిర్లాను కోరారు. అగ్నిపథ్ పథకం గురించి అయోధ్యలో స్థానికులకు పరిహారం చెల్లింపుపై రాహుల్ గాంధీ అవాస్తవాలు మాట్లాడారని కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిరణ్ రిజిజు ఆరోపించారు.

అందుకే కొనసాగాను!

కెప్టెన్ రోహిత్ శర్మకు కృతజ్ఞతలు

చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ భావోద్వేగం

బిడ్జ్‌టౌన్ : 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఫైనల్. అజేయ రికార్డుతో టైటిల్ పోరుకు చేరుకున్న టీమ్ ఇండియా ఆఖరు అడుగులో తడబడింది. ఆతిథ్య భారత్ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. భారత జట్టు చీఫ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ రెండేండ్ల పదవీ కాలం సైతం అక్కడితో ముగిసింది. 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్స్ ఫైనల్లోనూ ఆస్ట్రేలియా చేతిలోనే ఓడిన టీమ్ ఇండియా టైటిల్ నిరీక్షణకు తెరదించలేదు. చీఫ్ కోచ్‌గా రెండు టైటిళ్ల ముంగిట నిరాశ చెందిన రాహుల్ ద్రవిడ్.. టీమ్ ఇండియా కోచింగ్ బాధ్యతల నుంచి వైదొలిగేందుకు నిర్ణయం తీసుకున్నాడు. కానీ కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన ఓ ఫోన్ కాల్‌తో ద్రవిడ్ మనసు మార్చుకున్నాడు. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ చారిత్రక విజయంతో భాగమయ్యాడు. ఈ విషయాన్ని రాహుల్ ద్రవిడ్ బీసీసీఐ విడుదల చేసిన ఓ వీడియోలో వెల్లడించాడు. ' రోహిత్ శర్మ.. థ్యాంక్యూ వెరీ మచ్. నవంబర్‌లో నీవు చేసిన ఒక్క ఫోన్ కాల్‌తో చీఫ్ కోచ్‌గా కొనసాగాను. భారత జట్టు చీఫ్ కోచ్‌గా పని చేయటం ఎంతో గర్వకారణం. జట్టులోని ప్రతి ఒక్కరితో కలిసి పని చేయడాన్ని ఆస్వాదించాను. రోహిత్ శర్మకు బిగ్ థ్యాంక్స్. సాధారణంగా మాట్లాడేందుకు నాకు ఎప్పుడూ పదాల కొరత ఉండదు. కానీ తొలిసారి ఆ పరిస్థితి ఎదుర్కొన్నాను.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066